## తొమ్మిదేళ్లుగా కడుతున్న బ్రిడ్జి...
# ముచ్చటగా మూడోసారి కూలింది...

మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు ప్రభుత్వం దీనిపై రూ.1717 కోట్లు వెచ్చించింది. ఇప్పటికే రెండు సార్లు కూలిన ఈ బ్రిడ్జి శనివారం మరోమారు కూలిపోయింది. నిర్మాణంలో ఉండగానే ఇన్నిసార్లు కూలిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యాక ఎన్నిరోజులు నిలుస్తుందని ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని భాగల్పూర్ జిల్లాలో సుల్తాన్ గంజ్ – అగువాని గంగా నది రూట్ లో ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది నాలుగు లేన్లతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి తొమ్మిదేళ్లు గడిచినా పూర్తికాకపోవడంతో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు కట్టిన వాటిలో రెండు పిల్లర్లు కూడా కూలిపోవడంపై నిపుణులు మండిపడుతున్నారు. కాగా, ఖగరియా జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై స్పందిస్తూ.. వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే విమర్శలపై పాట్నా హైకోర్టు స్పందించి, నిర్మాణ పనులపై స్టే ఇచ్చిందన్నారు. ఇప్పటికే పూర్తయిన భాగాన్ని కూడా కూల్చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించిందని చెప్పారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా వంతెన కూల్చివేత పనులు చేపట్టారని వివరించారు. ఖగరియా, భాగల్పూర్ జిల్లాలను కలుపుతూ గంగా నదిపై నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి కాంట్రాక్టును ఎస్పీ సింగ్లా కంపెనీ దక్కించుకుంది. 2014 లో నిర్మాణ పనులు చేపట్టింది. నిర్మాణం పూర్తిచేయడానికి ప్రభుత్వం విధించిన గడువును ఎనిమిదిసార్లు పొడిగించింది. 2022 లో వచ్చిన తుపాను కారణంగా నిర్మాణం దెబ్బతింది. ఆ తర్వాత కూడా బ్రిడ్జి కూలిపోవడంతో నాణ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.

## బంగ్లాదేశ్ హింసాకాండలో
# 650 మంది మృతి.. ఐక్యరాజ్య సమితి నివేదిక..!

మొదటి పేజి తరువాయి

దాదాపు 650 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయంలో ఓ నివేదిక పేర్కొంది. జ్యుడీషియల్ కస్టడీలో హింసా, అరెస్టులు, మరణాలకు సంబంధించిన ఘటనలపై పారదర్శకంగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది. ఈ మేరకు హింసపై పది పేజీల నివేదికను సిద్ధం చేసింది. ఐరాస ఈ నివేదికను శుక్రవారం జెనీవాలో ఈ నివేదికను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. జూలై 16 నుంచి ఆగస్టు 4 మధ్య జరిగిన హింసలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో ఈ నెల 5–6 మధ్య జరిగిన హింసలో 250 మంది దుర్మరణం చెందారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేయాల్సి వచ్చింది. మీడియా నివేదికలు, పలు సంస్థలు జూలై నుంచి ఆగస్టు వరకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన హింసల్లో 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా పేర్కొన్నాయని నివేదిక తెలిపింది.నివేదిక ప్రకారం మృతుల్లో నిరసనకారులతో పాటు పాత్రికేయులు, వివిధ దళాల భద్రతా సిబ్బంది సైతం ఉన్నారు. హింసాకాండలో వేలాది మంది గాయపడ్డారు. కర్ఫ్యూ నేపథ్యంలో సమాచారాన్ని సేకరించేందుకు వారు సైతం ఇబ్బందులుపడ్డారని.. ఇంకా మరణాలు సైతం ఎక్కువగా ఉండవచ్చని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవానికి బంగ్లాదేశ్‌లో జూన్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఇచ్చిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే, నిరసన సమయంలో భద్రతా బలగాలు సైతం మానవ హక్కులను ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఆందోళనకారుల పట్ల భద్రతా బలగాలు కఠినంగా వ్యవహరించాయని.. దాంతోనే పరిస్థితి మరింత దిగజారిందని నివేదిక తెలిపింది. మైనారిటీలపై దోపిడీలు, విధ్వంసం, ఆస్తులకు నిప్పుపెట్టడం ఘటనలు సైతం జరిగాయని నివేదిక చెప్పింది. దాంతో పాటు అవామీ లీగ్ కార్యకర్తలుచ నాయకులపై సైతం దాడి చేశారని.. బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించాల్సి ఉందని నివేదిక తెలిపింది.

## హత్యాచార ఘటనపై వైద్యుల నిరసన..
# దేశ వ్యాప్తంగా నిలిచిన వైద్య సేవలు

ఢిల్లీ: కోల్‌కతా లోని ఆర్‌జీ కార్ దవాఖానలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఘటనను నిరసిస్తూ గత ఎనిమిది రోజులుగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. విధులను బహిష్కరించి బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇవాళ 24 గంటల పాటు వైద్యులు సమ్మెకు దిగారు. కోల్‌కతా సహా ఢిల్లీ, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్ సహా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు 24 గంటల పాటు సమ్మెకు దిగారు. వైద్యుల నిరసనతో ఇవాళ ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకూ 24 గంటల పాటూ వైద్య సేవలు అందుబాటులో ఉండవు. ట్ పేషెంట్ సేవలు, ఎంచుకున్న శస్త్రచికిత్స సేవలూ ఉండవు. అత్యవసర వైద్య సేవలు మాత్రం కొనసాగనున్నాయి. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కేంద్ర ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్లు ఉంచింది. ఎయిర్‌పోర్టుల మాదిరిగా దేశవ్యాప్తంగా ఉన్న దవాఖానలను కూడా 'సేఫ్ జోన్లు'గా ప్రకటించాలని ఐఎంఏ చీఫ్ డాక్టర్ ఆర్‌వీ ఆశోకన్ డిమాండ్ చేశారు. వైద్యులు, సిబ్బందిపై దాడుల కట్టడికి కఠిన చట్టం తీసుకురావాలన్నారు. బాధితురాలి కుటుంబానికి గౌరవప్రదమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్యుల పని గంటలు, పని పరిస్థితులపై ఐఎంఏ మరో డిమాండ్ చేసింది. హత్యాచారానికి గురైన బాధితురాలు వరుసగా 36 గంటల పాటు డ్యూటీలో ఉన్నారని, ఇది సరైనదేనా? అని ప్రశ్నించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి
# స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి: ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే తప్పకుండా వారికి మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పారు. ఇక జగన్ ప్రతిపక్ష హోదాపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పీకర్ తెలియజేశారు. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# ఆగస్టు 15 లోగా రుణమాఫీ ఎక్కడ చేశారు?

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు లెక్కలు చూస్తే కేవలం 22 లక్షల మంది రైతులకు, రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి గతంలో హరీశ్ రావుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య ఛాలెంజ్ ల పర్వం కొనసాగిన విషయం తెలిసిందే. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీది బోగస్ హామీ అని, ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే ఆగస్టు 15న రూ.2 లక్షల వరకున్న రైతుల రుణాలను మాఫీ చేస్తున్నట్లు వైరా సభావేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలో హరీశ్ రావును కించపరిచేలా పోస్టులు పెడుతున్నారు. దీనిపై శనివారం హరీశ్ రావు స్పందించారు. రైతు రుణమాఫీకి సంబంధించి తన సవాలు గురించి మాట్లాడేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

రుణమాఫీ పాక్షికమే..

రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి బూటకపు మాటలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఓ మాట, ఇప్పుడొక మాట అన్నట్లుగా మాటలతో పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో సంపూర్ణ రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్నారు. అయితే, ప్రభుత్వం రుణమాఫీ పూర్తిగా చేయలేదని, పాక్షికంగా మాత్రమే చేసిందని తెలిపారు. రుణమాఫీ లెక్కల విషయానికి వస్తే కాంగ్రెస్ నేతలు, రేవంత్ రెడ్డి చెప్పిన మాటల ఆధారంగానే మాఫీ లెక్కలు పరిశీలించవచ్చని చెప్పారు. రేవంత్ రెడ్డి వివిధ సందర్భాలలో మాట్లాడిన మాటలను వినిపిస్తూ రుణమాఫీ ఎక్కడ పూర్తయిందో చెప్పాలని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోలో రూ.40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. దీనికి సంబంధించిన పేపర్లను హరీశ్ రావు మీడియాకు చూపించారు. ప్రభుత్వంలోకి వచ్చాక రైతు రుణమాఫీపై కేబినెట్ మీటింగ్ తర్వాత ఈ మొత్తం నిధులు రూ.31 వేల కోట్లకు తగ్గించారని గుర్తుచేశారు. రుణమాఫీ అమలుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని హరీశ్ రావు చెప్పారు. దీనిపై తాను అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తుచేశారు. "ఎన్నికల మేనిఫెస్టోలో 40 వేల కోట్లని అన్నారు.. కేబినెట్ సమావేశంలో 31 వేల కోట్లు చెప్పారు, బడ్జెట్ లో 26 వేల కోట్లు కేటాయించారు. ఈ నిధులు ఎక్కడ సరిపోతాయి? ఎవరికి ఎగవెడతరు?" అని ప్రశ్నించినట్లు చెప్పారు. వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన తర్వాత నిజంగానే రుణమాఫీ పూర్తిచేశారేమోననే ఆశతో లెక్కలు చూశామని హరీశ్ రావు చెప్పారు. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు గుర్తించామని హరీశ్ రావు చెప్పారు. రుణమాఫీ పూర్తిచేయకుండా తనను రాజీనామా చేయమనడం కాదు.. రైతు రుణమాఫీ పాక్షికంగానే చేసినందుకు ప్రజలను క్షమాపణ కోరాలని, నిజాయితీ ఉంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# పిఠాపురం కాదు మెగా పురం...పవన్ ప్లాన్ అదేనా ?

మొదటి పేజి తరువాయి



తాను అందరి వాడిని అని అనుకున్నానని చెప్పేవారు. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదు అని ఆయన మధనపడేవాడు. అయితే ఇపుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అని చెప్పుకోవాలి. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. అది కూడా పవన్ అంటే ఎంతో ఇష్టం తో కూడిన అభిమాన జనం నీరాజనం పడుతోంది. పవన్ కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకునన ప్రయోగాత్మకంగా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. ఇక పవన్ పిఠాపురంలో సొంత ఇల్లు నిర్మించుకుంటున్నారు. పవన్ సోదరుడు నాగబాబు తమ్ముడు నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా లేకున్నా నాగబాబు మాత్రం జనసైనికులకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు లభించిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటాను అని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవడానికి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక బ్రహ్మాండమైన వార్త ఒకటి బయటకు వచ్చింది. అదేంటి అంటే ట్రిపుల్ ఆర్ తో గ్లోబల్ స్టార్ గా మారిన రామ్ చరణ్ పిఠాపురానికి గట్టి మేలు తలపెడుతున్నారు. అపోలో ఆసుపత్రిని అక్కడ భారీ ఎత్తున నిర్మించాలని చూస్తున్నారు. దీని కోసం అవసరమైన భూమిని తీసుకోవాలని అనుకుంటున్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగితే ఒక్క పిఠాపురానికే కాదు చుట్టు పక్కన ప్రాంతాలకు వైద్య పరంగా ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. రామ్ చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యానికి చెందిన వ్యక్తి కావడంతో పిఠాపురాన్ని వారు ఎంచుకుని తొందర్లోనే తమ ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక మెగా హీరోలు పెద్ద ఎత్తున ఉన్నారు. వారంతా కూడా తమకు తోచిన తీరున పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమాని పిఠాపురంలోని భూములకు ధరలు పెరిగాయి. చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పవన్ కోసమే అక్కడ భూములు కొనుగోలు చేస్తూ తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. అదేంటి అంటే మెగాస్టార్ చిరంజీవి కొత్త మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారు అని అంటున్నారు. మొత్తానికి ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు ఉంటే పిఠాపురాన్ని వాటిలో ఒకటి కాకుండా వేరే లెవెల్ కి తీసుకుని వెళ్తాను అని పవన్ ఎన్నికల్లో చెప్పినట్లుగా చేస్తున్నారు అని అంటున్నారు. పిఠాపురం కాదు అది మెగా పురం పవన్ కి అది ఇక మీదట శాశ్వత నియోజకవర్గం అని అంటున్నారు. పవన్ తన రాజకీయ జీవితంలో కొనసాగినన్నాళ్ళూ పిఠాపురం నుంచే పోటీ చేస్తారు అని కూడా అంటున్నారు. సో పిఠాపురం రూపు రేఖలు మారుతున్నాయన్న మాట.

# ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

మొదటి పేజి తరువాయి




గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేక రించి కలెక్టర్లకు అందజేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వంకుట్ల తారకరామారావు అన్నారు. కేటీఆర్ శనివారం మీడియా తో చిట్‌చాట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అది కారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డిలాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక మీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది.. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు.

రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..

రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని.. రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిందని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని.. వివరాలను కలెక్టర్లకు అందజేస్తామని.. ఆ తర్వాత ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలుపెడుతామని.. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రతి మంత్రి నియోజక వర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామన్నారు. మా కాల్ సెంటర్‌కి దాదాపు 1.20లక్షల ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఒక ప్రొఫార్మా తయారు చేసి.. దాని ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కానీ బాధ్యతలు తీసుకుంటారన్నారు.

**ఆందోళనలో రైతులు**

గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి ఈ సమాచారాన్ని నేరుగా సేకరిస్తాయన్నారు. కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని.. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాని నుంచి దృష్టి మళ్లించేలా అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలను కాంగ్రెస్ చేస్తుందని విమర్శించారు. సీఎం వందశాతం రుణమాఫీ పూర్తి అయిందని చెబుతుంటే.. ప్రభుత్వం రుణమాఫీ కానీ వాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు పెట్టడం దొల్ల వైఖరికి నిదర్శనమన్నారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయించడం దేనికి నిదర్శనమని నిలదీశారు. కేసీఆర్ గవర్నమెంట్ ఉన్న సమయంలో ఫాక్స్ కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం కారణంగా ఫాక్స్ కాన్ ఏమైనా వెనక్కి వెళ్లిపోయిందా..? 40వేలతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ని బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంబదులపైన, విస్తరణపై ప్రభుత్వం నిజనిజాలను బయటపెట్టాలని? లేదా ? సీఎం చెప్పాలన్నారు. సీఎం, రాష్ట్రష్ట చెప్పటం దేనికి నిదర్శనం నిలదీశారు. ఫాక్స్ కాన్ పెట్టు ప్రభుత్వం.. తదుపరి విస్తరణను ఫాక్స్ కాన్ సంస్థ చేస్తుందా మాట్లాడిన మాటలు, చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే ఫాక్స్ కాన్ కంపెనీ బెంగళూరుకి పోయిందా ? అనిపిస్తుందన్నారు.

# కడప కాళ్ళ కిందకు నీళ్ళు...జగన్ ఏం చేయబోతున్నారు ?

మొదటి పేజి తరువాయి



పూర్వకాలం రాజులు ఒక్కో దుర్గం జయించినట్లుగా ఏపీలో టీడీపీ కూటమి వైసీపీ ఆధీనంలో ఉన్న ఒక్కో మునిసిపాలిటీని జిల్లా పరిషత్తులను ఒక వ్యూహం ప్రకారం లాగేసు కుంటోంది. అలాగే మునిసి పాలిటీలను కార్పోరేషన్లను కూడా గట్టిగానే టార్గెట్ చేస్తోంది. అవన్నీ తెచ్చి తన ఖాతాలో వేసుకుంటోంది. ఏపీలో టాప్ టూ బాటమ్ కూటమి మాత్రమే కనిపించాలని వైసీపీని ఆనవాళ్ళు లేకుండా చేయాలని కూటమి పంతం పట్టినట్లుగా ఉంది. కూటమి చేతిలో అధికారం ఉండడంతో పాచికలు అన్నీ పారుతున్నాయి. అలా కూటమి పెద్దలు కడప మీద కన్నేశారు. కడప జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటే వైసీపీ అధినేత జగన్ కి గట్టి దెబ్బ పడుతుందని ఆలోచిస్తున్నారు. ఈ పరిణామంతో వైసీపీ అధినాయకత్వం అలెర్ట్ అయింది. కడప జిల్లా పరిషత్తుకు చెందిన జెడ్పీటీసీలను మొత్తం రమ్మంటూ హై కమాండ్ నుంచి పిలుపు వెళ్ళింది వారిని అందరికీ ఈ నెల 21న జగన్ తాడేపల్లిలోని తమ పార్టీ ఆఫీసులో కలవబోతున్నారు. వారితో కీలక సమావేశాన్ని నిర్వహించబోతున్నారు. ఈ సమావేశం ద్వారా వారికి దిశానిర్దేశం చేయనున్నారు. కడప జెడ్పీ పీఠం చేజారకుండా జగన్ తమ పార్టీ వారిని కట్టడి చేయనున్నారు అని అంటున్నారు. కడప జెడీలో మొత్తం 50 జెడ్పీటీసీ పదవులు ఉన్నాయి. ఇందులో రెండు ఖాళీలు ఉంటే మిగిలిన 48 జెడ్పీటీసీలలో 47 మంది వైసీపీకి చెందినవారే ఉన్నారు. ఇక సార్వత్రిక ఎన్నికలకు ముందు అయిదుగురు జడ్పీటీసీలు టీడీపీలో చేరారు. అలాగే ఒక జెడ్పీటీసీ బీజేపీలో చేరారు.అంటే ఇపుడు కడప జెడ్పీలో వైసీపీ బలం 41కి పడిపోయింది అన్న మాట. మెజారిటీ ఉండాలంటే 25 మంది ఉండాలి. కూటమికి ఏడుగురు ఉన్నారు. మిగిలిన వారి కోసం వల వేస్తున్నారు. అలా ఆపరేషన్ ఆకర్ష్ ని స్టార్ట్ చేశారు. దాంతో ఉలిక్కిపడిన వైసీపీ హై కమాండ్ కడప కోటను నిలబెట్టుకునేందుకు ఈ కీలక మీటింగ్ ఏర్పాటు చేసింది. ఈ సమావేశం తరువాత వైసీపీ వ్యూహం ఏమిటి అన్నది బయటకు వస్తుంది. ఇదిలా ఉంటే ఏపీలో గత రెండు నెలలుగా వైసీపీ నుంచి స్థానిక ప్రజా ప్రతినిధులు టీడీపీ కూటమిలో చేరుతున్నారు. వారిని అప్పట్లోనే పిలిచి ఇలాంటి మీటింగులు ఏర్పాటు చేసి హై కమాండ్ భరోసాగా నిలిస్తే కొందరు అయినా ఆగేవారు కదా అన్న మాట ఉంది. ఇపుడు ఏకంగా కడప కాళ్ళ కిందకే నీళ్ళు రావడంతో వైసీపీ హై కమాండ్ అలెర్ట్ అయింది అని అంటున్నారు. ఇక మీదట అయినా వైసీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఇదే తరహా మీటింగులు నిర్వహించి తమ వారిని కట్టడి చేసుకోకపోతే ఏపీలో వైసీపీ రాజకీయ ఉనికికే ముప్పు వచ్చేలా ఉంది అని అంటున్నారు. కడపతో జగన్ మొదలెడుతున్నారు కాబట్టి ఏపీలో ఉన్న జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులు మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వైసీపీ ప్రజా ప్రతినిధులతో మీటింగులు వరసగా పెట్టాలని కోరుతున్నారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జగన్ స్థానిక ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల వల్లనే కూటమి వ్యూహం విఫలం అయి పోటీకి దూరం జరిగింది. అధినాయకత్వం అన్నాక తమ పార్టీ వారికి కాపాడుకోవడంలో శ్రద్ధ చూపించకపోతే ఎలా అన్న చర్చ కూడా సాగుతోంది.

## సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం
# దేశ ఆర్థిక పరిస్థితిని బలహీన పరచొద్దు

మొదటి పేజి తరువాయి

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లాలో స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వద్ద ఉన్న డబ్బు ఆధారంగా పెట్రోలు కొనుగోలు చేయరాదని, మన అవసరాన్ని బట్టి కొనుగోలు చేయాలని సూచించారు. డబ్బే ప్రధానంగా వీటిని ఇష్టం వచ్చినట్లు మనం వినియోగిస్తే భవిష్యత్ తరాలను మనం కష్టాల్లో పడేసినట్లు అవుతుందన్నారు. సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక శక్తిని బలహీన పరచడం సరికాదని పేర్కొన్నారు. నౌకాశ్రయాల నుంచి ముడి ఇనుము విదేశాలకు ఎగుమతి అవుతుందని, దీనివల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని , దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కొంత మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారన్నారు.దీన్ని దేశం భరించే పరిస్థితుల్లో లేదని అన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు వెంకయ్య నాయుడు కన్న కల సాకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దంపతులు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు నా చరిత్ర తెలుసు...
# రేవంత్ రెడ్డి చరిత్ర కూడా తెలుసు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన చరిత్ర తెలుసునని... అలాగే సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర కూడా తెలుసునని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతు రుణమాఫీ పాక్షికంగా చేశామని ప్రభుత్వం చెబితే అంగీకరిస్తామని, కానీ పూర్తిగా చేశామంటే ఒప్పుకునేది లేదన్నారు. రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత రూ.17 వేల కోట్లు మాత్రమే చేసిందన్నారు. రైతులకు రూ.14 వేల కోట్లు కోత పెట్టారని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా చేయకుండానే తనను రాజీనామా చేయమని డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. క్షమాపణ చెప్పాల్సింది, రాజీనామా చేయాల్సింది తాను కాదని... పాక్షిక రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రుణమాఫీకి సంబంధించి నేరుగా రైతుల వద్దకే వెళ్లి అడుగుదామా? అని ప్రశ్నించారు. పాక్షిక రుణమాఫీ చేసి తనను రాజీనామా చేయమని అడగడం ఏమిటన్నారు. అసలు కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని మాట చెప్పి... తప్పిందెవరు? అని ప్రశ్నించారు. ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర తనది అన్నారు. రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీలు సంపూర్ణంగా అమలు చేస్తే రాజీనామా చేస్తానని చెప్పానని... కానీ ఏదీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి... 26 లక్షల మందికి మొండిచేయి చూపిందన్నారు.

## విచారణకు గవర్నర్ అనుమతితో
# గతంలో అరెస్టయిన ముఖ్యమంత్రులు

మొదటి పేజి తరువాయి

గతంలో సీఎంలపై విచారణకు గవర్నర్ అనుమతిచ్చిన చాలా సందర్భాల్లో సీఎంలు అరెస్టయ్యారు. దాంతో ఇప్పుడు సిద్ధరామయ్య కూడా అరెస్ట్ అవుతారనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. గవర్నర్ విచారణకు అనుమతించడంతో గతంలో అరెస్టయిన సీఎంల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

లాలూ ప్రసాద్ యాదవ్

1997లో దాణా కుంభకోణానికి పాల్పడినట్లు అప్పటి బీహార్ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆరోపణలు వచ్చాయి. దాంతో విపక్షాలు తీవ్రంగా విమర్శలు చేశాయి. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరడంతో సీబీఐ విచారణ చేయాలనే డిమాండ్ వినిపించింది. తీవ్ర గందరగోళం నెలకొన్న నేపథ్యంలో అప్పటి బీహార్ గవర్నర్ ఏఆర్ కిద్వాయ్.. లాలూ యాదవ్‌పై కేసు నమోదు చేయడానికి అనుమతి ఇచ్చారు. అనంతరం సీబీఐ ఈ కేసు దర్యాప్తును ప్రారంభించింది. విచారణ తర్వాత సీబీఐ నాటి సీఎం లాలూను అరెస్టు చేసింది. దాంతో లాలూ తన భార్య రబ్రీదేవిని సీఎం కుర్చీపై కూర్చోబెట్టారు.

బీఎస్ యడ్యూరప్ప : 2011లో బీఎస్ యడ్యూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్నారు. అదే సమయంలో సంతోష్ హెగ్డే నేతృత్వంలోని లోకాయుక్త యడ్యూరప్పపై అవినీతి ఆరోపణలు చేసింది. యడ్యూరప్ప అక్రమంగా భూములు కేటాయించారని ఆరోపించింది. దాంతో అప్పటి కర్ణాటక గవర్నర్ హన్స్‌రాజ్ భరద్వాజ్.. యడ్యూరప్పపై విచారణకు అనుమతి ఇచ్చారు. హన్స్‌రాజ్ తీసుకున్న ఈ నిర్ణయంపై అప్పట్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. లోకాయుక్త కోర్టు యడ్యూరప్పకు అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. 2011 అక్టోబర్‌లో యడ్యూరప్ప అరెస్టయ్యారు. దాంతో ముఖ్యమంత్రి పదవిని వదులుకున్నారు. ఈ కేసులో యడ్యూరప్ప 23 రోజుల పాటు జైలులో ఉన్నారు. అనంతరం ఈ కేసును సీబీఐ టేకోవర్ చేసింది.

అరవింద్ కేజ్రీవాల్ : 2022లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా కేజ్రీవాల్ ప్రభుత్వ మద్యం పాలసీపై దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. ఈ కేసులో తొలుత అప్పటి ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను సీబీఐ విచారించింది. 2022 అక్టోబర్‌లో ఈడీతోపాటు సీబీఐ.. సిసోడియాను అరెస్టు చేశాయి. సిసోడియాపై కేసు విచారణ జరుగుతుండగానే ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నిందితుడిగా చేర్చింది. సుదీర్ఘ విచారణ తర్వాత 2024 మార్చిలో %జుణ% కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. అనంతరం సీబీఐ కూడా తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకుంది. అయితే కేజ్రీవాల్ మాత్రం సీఎం పదవికి రాజీనామా చేయడంలేదు.

మధు కోడా : 2006లో కాంగ్రెస్, జార?ండ్ ముక్తి మోర్చా పార్టీల మద్దతుతో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే మధు కోడా జార?ండ్ ముఖ్యమంత్రి అయ్యారు. కోడా ప్రభుత్వం 2 సంవత్సరాలు సజావుగా కొనసాగింది. ఆ తర్వాత సీఎం మధుకోడాపై మైనింగ్ స్కామ్ ఆరోపణలు వచ్చాయి. బొగ్గు గనుల కేటాయింపులో దాదాపు రూ.400 కోట్ల అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దాంతో అప్పటి గవర్నర్ సిబ్తే రిజ్వీ.. మధుకోడాపై దర్యాప్తు కోసం సీబీఐకి లేఖ రాశారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించినప్పుడు మనీలాండరింగ్‌కు సంబంధించిన ఆధారాలు దొరికాయి. 2009లో కోడా కేసులో సీబీఐ, ఈడీ సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి. విచారణలో కోడాను సీబీఐ అరెస్ట్ చేసింది. 2012 వరకు ఆయన జైలులోనే ఉన్నారు. ఈ కేసులో అతనికి 2017లో శిక్ష పడింది. ప్రస్తుతం మధు కోడా భార్య రాజకీయాల్లో ఉన్నారు.

సిద్ధరామయ్యను అరెస్ట్ చేస్తారా..?

ముడా కుంభకోణంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. దాంతో ఆయనపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కాగా సిద్ధరామయ్యపై కుట్ర జరుగుతోందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. సిద్ధరామయ్యను జైలుకు పంపడం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం సీఎం సిద్ధరామయ్య న్యాయ సలహా తీసుకుంటున్నారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక ప్రభుత్వం కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉంది.

# ఈ నెల 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం




ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాల యంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ముత్యాలమ్మపాలెం పంచాయతీలో జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో.....

## చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు క్లీన్ చీఫ్ చేసిన మత్స్యకార నేత చింతకాయల



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల, జీల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చైర్మన్ గా వాసుపల్లి నరేంద్ర, వైస్ చైర్మన్ గా అర్జిల్లి కుమారి గెలిపెందినారు మరియు దిబ్బపాలెం మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల లో జరిగిన ఎన్నికలలో చైర్మన్ గా చింతకాయల దేముడు, వైస్ చైర్మన్ గా గనగళ్ళ దేవి గెలుపొందినారు ,ముత్యాలమ్మపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఎన్నికలలో చైర్మన్ గా చింతకాయల చిన్నారి ,వైస్ చైర్మన్ గా సూరాడ గంగ భవాని గెలుపొందినారు ,జాలారిపేట మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల లో జరిగిన ఎన్నికలలో చైర్మన్ గా మద్దు పోల్లమ్మ ,వైస్ చైర్మన్ గా వాడుమెదల ముత్యాలమ్మ గెలుపొందినారు .మరియు ప్రభుత్వ అశ్రమ ఉన్నత పాఠశాలలో ( వాడచీపురుపల్లి ) ఎన్నికలలో జరిగిన



చైర్మన్ గా అర్జిల్లి కృష్ణ ,వైస్ చైర్మన్ గా కన్నూరు రాజమ్మ గెలుపొందినారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గెలుపొందిన చైర్మన్ లు మాట్లాడుతూ మా అందరి విజయం వెనుక సీనియర్ మత్స్యకార నాయకులు చింతకాయల ముత్యాలు గారు కృషి, పట్టదల ఎంతైన ఉందని కొనియాడారు , ముత్యాలు గారు నాయకత్వం లో మా స్కూల్ లో విద్యార్థులు ఉన్నతి చదువులు చదవడానికి , మా పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది ముఖ్యా అతిథి గా విచ్చేసిన గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం చదువుకునే చదువులకు విద్యావేత్తలుగా ఉపాధ్యాయులు ఏ రకంగా తోడ్పడుతారో, ప్రభుత్వం ఇచ్చేటటువంటి విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు వెళ్ళేటటువంటి విధానాల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ కూడా ఉపాధ్యాయులకి విద్యార్థులకి వాళ్ళ భవిష్యత్తును ఉన్నత శిఖరాలు తీర్చిదిద్దే విధానంలో భాగస్వాములు అవటం కోసం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పించేటువంటి ఓ చక్కటి అవకాశం అని అన్నారు , పిల్లల తల్లిదండ్రులు కూడా శ్రద్ద వహించి పిల్లల భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీర్చే విధానంలో ఈ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కూడా వాళ్ళ భవిష్యత్తును ఉన్న శిఖరాలకు తీసుకెళ్లే విధానంలో ముందుండి నడిపిస్తారని ఆశతో వీళ్ళని ఎన్నుకోవడం జరిగింది. అని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, ఎంపిటీసి అర్జిల్లి దేవి రవి ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు , మైలపల్లి బంగారు రాజు ,కోవిరి రాయుడు ,చింతకాయల మహేష్ ,చింతకాయల చిన్నారావు ,చింతకాయల బంగారురాజు ,గనగళ్ళ కొదండరావు ,చింతకాయల ముత్యాల నాయుడు, కోవిరి నరేష్ ,సూరాడ దశిమిరాజు ,అర్జిల్లి అప్పలరాజు, చింతకాయల అప్పారావు, వార్డ మెంబరు ఒలిశెట్టి పోల్లమ్మ ,సమ్మంగి సోమేశ్వరరావు ,ఒలిశెట్టి అప్పలరాజు ,కణితి చినసోమేష్ , మరియు స్కూల్ సిబ్బంది ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తాడి ప్రాథమిక పాఠశాల నాడు- నేడు పనుల్లో

# నాకు రావలసిన కూలీ డబ్బులు ఇప్పించండి

## ఒక సామాన్యుడు ఆవేదన



ఉమ్మడి విశాఖ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. తాడి గ్రామంలో గత మూడేళ్ల క్రితం తాడి ప్రాథమిక పాఠశాలలో 24 లక్షల రూపాయలతో చేపట్టిన నాడు- నేడు పనుల్లో కూలీలను పెట్టి పనిచేయించిన డబ్బులు ఇప్పటికీ తనకు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారు అంటూ తాడి గ్రామానికి చెందిన జుత్తుక రాము వాపోతున్నాడు. వివరాల్లోకెళ్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా నాడు - నేడు నిధులతో ఇక్కడి పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన జుత్తుక రాముకు పని చేయించడానికి స్కూల్ కమిటీ చైర్మన్ ముమ్మన ప్రసాదు సచివాలయం ఇంజనీరింగ్ సెక్రెటరీ గణేష్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో మధ్య వర్తిగా మాజీ సర్పంచ్ పితాని నీలకంఠరావు ఒప్పందం రాయించారు. తాను చదువుకో లేనందున తనకు 220 రూపాయలు చెప్పి అగ్రిమెంట్ మీద సంతకం పెట్టించుకున్నారు.ఇప్పుడు 210 ఒప్పందం అంటున్నారు అని రాము వపోతున్నాడు. పనులు జరుగుతున్నంత కాలం రాము డబ్బులు చెల్లించామని అడిగినప్పటికీ పని పూర్తయిన తరువాత చెల్లిస్తామంటూ వాయిదా వేసుకుంటూ వచ్చారని,పని పూర్తయినప్పటికీ ఇప్పటికీ రాముకి రావలసిన సొమ్మును చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.గ్రామ పెద్దలచే ఎన్నిసార్లు తాను విన్నవించుకున్న ఫలితం లేకపోయేసరికి, ప్రతి సోమవారం కలెక్టర్ ఆఫీసులో నిర్వహించే స్పందన కార్యక్రమంలో బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీనిపై స్థానిక ఎంఈఓ అతనిని పిలిపించి, స్కూల్ కమిటీ చెల్లించాల్సిన సొమ్మును ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ వారిలో ఎటువంటి స్పందన లేదు. అయితే కూలీలను పెట్టి పని చేయించిన తనకు డబ్బులు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. అలాగే స్కూల్లో జరిగినటువంటి నాడు నేడు కార్యక్రమానికి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి సిమెంటు, మరియు ఇసుక,ఇటుక, ఇనుమును మొదలగున్నవి దొంగతనం చేసి తీసుకుపోవడం జరిగిందని అప్పుడు తాను రాత్రిపూట ఎందుకు తీసుకెళ్తున్నారు అని అడగ్గా నీకెందుకు నీ పని నువ్వు చూసుకో అని సచివాలయం ఇంజనీరింగ్ సెక్రటరీ గణేష్ మరియు స్కూల్ కమిటీ చైర్మన్ ముమ్మన ప్రసాదు తనపై దురుసుగా మాట్లాడడం జరిగిందని అంటున్నాడు.వాళ్లు తీసుకు వెళ్లినట్లుగా ఆధారాలతో సహా నిరూపిస్తానంటూ చెబుతున్నాడు. తనకు జరిగినటువంటి అన్యాయన్ని మరియు ఇంకా ఏ స్కూల్లో జరగకూడదని ఉద్దేశంతో మీ అందరికీ తెలియపరుస్తున్నాను తనకు తగిన న్యాయం చేయమని అధికారులను మరియు జర్నలిస్టులను కోరుకుంటున్నాడు.

# ప్లానింగ్ సెక్రటరీ అండ్ తో దేశపాత్రునిపాలెంలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : పరవాద 79 వ వార్డు దేశపాత్రునిపాలెంలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. తమ కళ్ళముందే పోటాపోటీగా అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు కన్నెత్తైనా చూడలేని పరిస్థితిలో ఉన్నారు.అసలు ఉద్యోగాలు ఎలా చేస్తున్నారో అర్థం కాలేదు స్థితిలో ఉన్నారే అని అంటున్నారు ప్రజలు . దేశపాత్రుని పాలెం సాయినగర్ కాలనిని అనుకోని సర్వేనెంబర్ 98/12 లో ప్రస్తుతం నాలుగు షెడ్ల నిర్మాణాలు యధావిధిగా జరుగుతున్నాయి. వీటికి టౌన్ ప్లానింగ్ నుంచి ఎలాంటి అనుతులు కూడా లేవు. పైగా ఇది ప్రభుత్వ భూమిగా వెబ్ ల్యాండ్లో చూపిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం అసైన్మెంట్ ల్యాండ్ చెయిచున్నారు. ఒకవేళ అసైన్మెంట్ ల్యాండ్ అయిరే అందులో క్రయ విక్రయాలు దానీ, ఎలాంటి షెడ్లు, భవన నిర్మాణాలు గానీ జరుపకూడదన్న నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. అలాగే క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయి. అయినా కానీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా ఆక్రమణలను తొలగించవలసింది పోయి మాకు సంబంధం బేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అంతా టౌన్ ప్లానింగ్ అధికారులే



చూసుకోవాలంటూ తప్పించుకుంటున్నారు. వాళ్ల విధులను మర్చిపోయి పెద్ద నిర్మాణం టౌన్ ప్లానింగ్ సెక్రటరీ అని మకు ఎలాంటి సంబంధం లేదంటూ సచివాలయం వీఆర్వో చెప్పుకొస్తున్నారు. అదే రీతిలో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు కూడా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను ఆడు కోవాల్సింది పోయి రెవెన్యూ అధికానుంచే బాధ్యత అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా వదిలేశారు . ఇలా ఒకరి మీద ఒకరు నెట్టుకుని తమకు సంబందం లేదంటే తనకు సంబందం లేదని సచివాలయ ప్లానింగ్ సెక్రటర్, ఇటు సచివాలయం వీఆర్వో సాయి కూడా కాలక్షేపన చేస్తూ వస్తున్నారు. ఈ రెండు శాఖల అధికారుల పునహార తీరు పై విమర్శలూ లేకపోలేదు. అక్రమార్కులతో ఒప్పందం. చేసుదుని ఒకరి పై ఒకరు నెట్టుకుంటూ పిర్యాదు దారులను ఇలా తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో పార్టీ నేతలు చేసిన అనేక అక్రమాలలో సహాయ సహకారాలు ఉన్నట్లు ఈ సిబ్బంది పై అప్పట్లో విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం మాదినప్పటికీ గత ప్రభుత్వం లోనే ఉన్నామన్న భ్రమతో ఇంటా వీరు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీరి వలన విలువైన ప్రభుత్వ భూములు ఖర్యాక్రాంతం అవ్వడమే కాకుండా అక్షమ నిర్మాణాల వలన బీవీఎంసీ ఆదాయానికి భాద్ గానే గండ్ పడుతోంది. సంబంధిత రెవెన్యూ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు స్పందించి అసైన్మెంట్ భూమిలో జరుగుచున్న అక్కడ నిర్మాణాల పై చర్యలు. తీసుకోవాలని. అలాగే అక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న సచివాలయ సిబ్బంది పై విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు కోరుతున్నారు .

# జస్టిస్ ఫర్ మౌమిత అంటూ నిరసన చేపట్టిన వైద్యులు



తనకల్లు, (శుభోదయం న్యూస్): కోల్ కత్తాలో జరిగిన డాక్టర్ మౌమిత గారి ఘటనను నిరసిస్తూ కొక్కంటి క్రాస్ లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు వైద్యాధికారులు మరియు ఆశ వర్కర్లు ఆర్ఎంపీ డాక్టర్లు జాతీయ రహదారిపై ర్యాలీని నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కొక్కంటి పి.హెచ్.సి వైద్యులు, డాక్టర్ ధర్మరాజు మరియు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ ఘటనను ఉద్దేశిస్తూ కోల్ కత్తా లో జరిగిన ఈ ఘటన, ఏ డాక్టర్ కు జరగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే వైద్యులు దేవుడి తో సమానంగా భావించాలని, జస్టిస్ ఫర్ మౌమిత అంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# పల్లెల్లో దోమల మందు పిచికారీ చెయ్యండి మహా ప్రభో

## పల్లెటూరులో క్యాంప్ లు నిర్వహించాలి




కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : సీజనల్ వ్యాధులతో పల్లె పట్టణం అని తేడా లేకుండా ప్రజలు మంచం పడుతున్నారు. రాష్ట్రము లోని జిల్లాల్లో మున్సిపాలిటీలు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బెంబేలెత్తిస్తున్నాయి.అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, కాలనీలు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో నిత్యం ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదునుగా తీసుకున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రజలు ఎక్కువ శాతంలో జ్వరాల బారిన పడుతున్నారు.

**సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు:**

సీజనల్ వ్యాధుల భయాన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీ డాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. జ్వరం వస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పేర్లు చెప్పి అనవసర పరీక్షలు నిర్వహించి ప్రజలను దోచుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇంటి ఆవరణలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ లు చెబుతున్నారు.గ్రామలల్లో దోమల మందు పిచికారీ చెయ్యాలని క్యాంప్ లు కూడా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## కారంపూడిలోని మహాత్మా గాంధీ జాతీయ

# గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో...



కారంపూడి మండలం, శుభోదయం న్యూస్ : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని అన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి రామారావు స్ఫూర్తితో




,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే అధికారులు మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండటం దేవుడు కేరుక కనీసం ప్రభుత్వం ఆఫీస్ లో కుడా ఉండరు. కారంపూడి లోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో ఆ కార్యాలయ సిబ్బంది ఒక్కరు కుడా అందుబాటులో లేరు. ఇంత జరుగుతున్న ఉన్నతధికారులు సైతం నిమ్మకు నేరెతునట్లు వ్యవహరుస్తున్నారు.

## ఘనంగా కారంపూడిలో

# ఏపీ యూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ వేడుకలు



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు కారంపూడిలోని ఘనంగా ఏపీయూడబ్ల్యూజే కారంపూడి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కారంపూడి లోని శుద్ధ గుంతల కాలనీలో గల ఎంపీపీ స్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మానసిక వికలాంగులు స్కూల్లో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య మాట్లాడుతూ సమాజంలో విలేకరులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, సమాజంలో మంచి చెడులను వారి ద్వారానే ప్రజలకు తెలుస్తాయని అన్నారు విలేకరులకు తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గోరంట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే విలేకరులకు తన వంతు సాయం ఎప్పుడూ అందిస్తూ ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా కారంపూడి పట్టణ పరిధిలోని శుద్ధ గుంతల కాలనీలోని



ఎంపీపీ స్కూల్లో సమస్యలపై మాట్లాడుతూ సుమారు లక్ష రూపాయల వరకు తమ సొంత నిధులతో స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపిమాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, గాడిపర్తి పూర్ణయ్య, వసంత రామారావు, రత్తయ్య, ఏడుకొండలు, ప్రసాదు, ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కోశాధికారి గుట్లపల్లి వెంకటప్పయ్య, కమిటీ సభ్యులు వీరేంద్ర, మండల కమిటీ అధ్యక్షులు బాణావతి రాజేష్ నాయక్ కార్యదర్శి అల్లి కరుణాకర్ కోశాధికారి కల్లూరి.గోపి నియోజకవర్గ కమిటీ సభ్యులు మనం జానీ, సాయి, సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ స్వామి, బిట్ర రామకృష్ణ, సూరే నాగేశ్వరరావు, వరప్రసాద్, కొత్త అశోక్, అనిల్, అల్లావుద్దీన్, మిరియాల శ్రీనివాసరావు, కోట సాగర్, కోట దివాకర్ కమిటీ సభ్యులు కారంపూడి మండల విలేకరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు రక్షించే వారికి ప్రాణరక్షణ కరువు

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం అత్యంత పాశవికం

## వైద్యులు మౌనిక, రమ్య




కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకే ప్రాణ రక్షణ లేకుండా పోయిందని కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమ్య, మౌనిక అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటనపై వారు మాట్లాడుతూ నిరంతరం రోగులకు సేవలందిస్తూ ప్రజల బాధలను తొలగించే వైద్యులపై దాడులు పాశవికమైన చర్య అని అభివర్ణించారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలలో రక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘటనపై యావత్ ప్రపంచం సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి ఘటనల వల్ల మహిళల్లో భయాందోళనలు ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కళాశాలల్లో, పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తిస్థాయి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఈ మహిళా డాక్టర్ కి న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కన్యకాపరమేశ్వరికి శ్రావణ పూజలు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): శ్రావణ శోభతో గత రాత్రి స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం కళకళలాడింది. ఇంటింటా వరలక్ష్మి వ్రతాలు ఆచరించిన మహిళలు సాయంత్రం ఆలయానికి వెళ్లి విశేషాలంకరణలో ఉన్న అమ్మవారికి భక్తి ప్రపత్తులతో శ్రావణమాస పూజలు చేశారు. అమ్మవారిని నగలతో అందంగా అలంకరించి భక్తి గీతాలు, శ్లోకాలతో స్తుతించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పొంగళ్లను, వివిధ రకాల పిండి వంటలు, పండ్లతో నైవేద్యం సమర్పించారు.మహిళలు చీర, పసుపు కుంకుమలతో సారెను అమ్మవారికి సమర్పించి కుంకుమ పూజలు చేశారు .అర్చకులు శ్రీష్టి సత్యనారాయణ శర్మ వరలక్ష్మి వ్రత ప్రాశస్త్యాన్ని వివరిస్తూ కుంకుమార్చన, మంత్రపుష్పం పూజలు చేశారు. విశేష పూజల అనంతరం వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసింది. వరలక్ష్మి వ్రత పూజ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహిళలు విశేషంగా పాల్గొనగా, ఆలయ కమిటీ చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య ప్రముఖులు నాళం బాబు, నేతాజీ, గుండా రామ్మూర్తి, దేవరశెట్టి వెంకట నరసయ్య, నాళం చినబాబు తదితరులు పాల్గొన్నారు

# ఒకరు ఉప్పెన, మరొకరు గర్జన వెరసి ప్రళయాలే



ప్రకాశం జిల్లా బ్యూరో, **(శుభోదయం న్యూస్):** ఒకరు ఉవ్వెత్తున ఎగిసిన కెరటం, మరొకరు గర్జించే సింహం కాంబినేషన్ చూస్తేనే నెక్స్ట్ లెవెల్ లో ఉన్నట్లు అనిపిస్తుంది. వారే ఒకరు యారవ శ్రీను, మరొకరు బొల్లా నరసింహారావు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీనును అభినందించి శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు. పథక రచన చేస్తున్న వారిద్దరిని చూసినవారి ఆనందానికి అవధులు లేవు.

## యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన సాంబయ్య, శివ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీనుకు నర్సింగ్ సాంబయ్య, కటకం శివప్రసాద్ లు ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్గ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## ట్రబుల్ షూటర్ యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన డివి మనోహర్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన పామూరు మాజీ సర్పంచ్, సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు, 2024 పామూరు ఎన్నికల కమిటీ చైర్మన్ డివి మనోహర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్గ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, కావిటి సుబ్బయ్య, పాలపర్తి రమణయ్య ( గోపాలపురం) కోటిరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, కావేరి రసూల్, వీరబాబు, మొగుళ్లూరి మధు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కోటపాటి జనార్దన్ రావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : శనివారం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఎగ్జిట్ పోల్స్ నిర్వహించే చాణక్య సర్వే సంస్థ సభ్యుడు మనోజ్ వివాహం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో చాణక్య సర్వే సంస్థ అధినేత అనిల్, పలువురు బంధువులు పాల్గొన్నారు.

## యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన మొగుళ్లూరి మధు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు మొగులూరు మధు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్గ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు మధు ధన్యవాదాలు తెలిపారు.

# పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోటపాటి, యారవ, బొల్లా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోట్రావులపాడు లో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన



రాష్ట్ర టిడిపి కార్యదర్శి ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు, ఏఎంసీ చైర్మన్ (కాబోయే) యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, నాయబ్ రసూల్, దేవరపు మాల్యాద్రి, కోటపాటి రాజేంద్ర, గోపాల్, ప్రభాకర్, ఎం శీను బెంగళూరు, మాలకొండయ్య, నాగయ్య, వెంకట్ మహేష్, కావేరి రసూల్, సత్యం, డోలా శేషాద్రి, కోటపాటి మహేష్, సుబ్బారెడ్డి, వసంత రాజు, మల్లికార్జున, భాష, గొల్ల వీరబాబు, కోటపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ట్రబుల్ షూటర్ యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన స్వయంకృషి నాయబ్ రసూల్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు నాయబ్ రసూల్ ధన్యవాదాలు తెలిపారు.

# సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివి

### పెనుకొండ నియోజకవర్గ విలేఖరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన మంత్రి సవితమ్మ



తనకల్లు, (శుభోదయం న్యూస్): బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత శనివారం విలేకరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ విలేఖరులతో మాట్లాడూతు తను కష్ట కాలంలో ఉన్నపుడు



నా వెంట నడిచారని,ఆనాడు నాకు ఏ సమస్య వచ్చిన నా వెంట ఉండి,ఏ అనుమానం వచ్చిన తనకు ఆనుమానం పై నివృత్తి చేసారని,అప్పటికి,ఇప్పటికి,ఎప్పటికి నేనూ మీ మనిషేనని,ఎ కష్టం వచ్చిన మీ వెంట ఉంటానని మంత్రి తెలిపారు,అంతేకాకుండ జర్నలీస్టుల కొసం పెనుకొండలో ప్రెస్ క్లబ్ నిర్మిస్తామని,ఇళ్ళు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని,అలాగే జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజులు రాయితీ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు,అనంతరం విలేఖరులకు విందు ఇచ్చి,అందరికి గిఫ్ట బాక్స్ లు ఇచ్చారు.

# డాక్టర్ మౌనిత ఘటనపై రాజమహేంద్రవరంలో భారీ నిరసన ర్యాలీ

### కొవ్వొత్తులతో, ప్లకార్డులతో నినదిస్తూ కథంతొక్కిన వైద్యులు వైద్య సిబ్బంది, నర్సులు...




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత ఘటనపై దోషులను తక్షణం పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, డాక్టర్ మౌనిత ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో రాజమహేంద్రవరంలో శుక్రవారం రాత్రి వైద్యులు, వైద్యప్రొఫెసర్లు, వైద్యనిపుణులు, వైద్య సిబ్బంది, నర్సులు, నర్సింగ్ విద్యార్థులు భారీ స్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ నిరసన ర్యాలీకి స్థానిక శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలియజేస్తూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ మౌనిత ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.ఐఎంఏ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ పిడుగు విజయభాస్కర్, డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ దోషులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అత్యవసర సేవలు తప్ప అన్ని అన్ని రకాల వైద్య సేవలు బందు చేస్తామని హెచ్చరించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూకోల్ కత్తాలో డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలన్నారు.ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం..హృదయ విధాయకరమన్నారు.ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని, వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి మౌమిత ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.నగరంలోని అన్ని ఆసుపత్రుల వైద్యులు , వైద్య నిపుణులు, ప్రొఫెసర్లు, నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది భారీ స్థాయిలో ఈ ర్యాలీలో పాల్గొని డాక్టర్ మౌమిత ఆత్మకు శాంతి చేకూరాలని నినదిస్తూ..కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఏవిఏ రోడ్ రామాలయం జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు సాగింది.

# 19 నుండి 26వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):19 నుంచి 26వరకు ఇస్కాన్ శ్రీ శ్రీ రాధాగోపీనాథ్ దశావతార మందిర్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్యామాంగ శ్రీనివాస్ దాస్, హేమ నిమాయదాస్ తెలిపారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. ఇస్కాన్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజూ సా. 4 గం.లకు విశ్వశాంతి మహా యజ్ఞము, అనంతరం దేవాదిదేవుడు శ్రీకృష్ణుని లీలా కథామృతముపై ప్రవచనం, వాహన సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఊంఝుల సేవ ఉంటాయని చెప్పారు. తొలిరోజు 19వ తేదీన శ్రీ బలరామ జయంతి మహోత్సవం సందర్భంగా ఉదయం 11గంటలకు శ్రీ జగన్నాథ బలదేవ సుభద్రాదేవికి మహాకుంభాభిషేకము, అనంతరం శ్రీ బలరాముని లీలలపై ప్రవచనము, మహాహారతి తదనంతరం మహా ప్రసాద వితరణ ఉంటాయని తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవ రోజులలో స్వామి వారి దర్శనం ఉదయం 7.30 గంటల నుండి రాత్రి 9 గం. ల వరకు ఉంటుందని శ్యామాంగ శ్రీనివాస్ దాస్, హేమ నిమాయదాస్ చెప్పారు. 19న పల్లకి సేవ, 20న చంద్రప్రభ వాహన సేవ, 21న సూర్యప్రభ వాహన సేవ, 22న అశ్వవాహన సేవ, 23న గజవాహన సేవ 24న హనుమత్ వాహన సేవ, 25 న గరుడ వాహన సేవ, 26 న అనంత శేష వాహన సేవ ఉంటాయని వారు వివరించారు. 26వ తేదీ సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తెల్లవారుఝామున 4.30 . మహామంగళహారతితో ప్రారంభించి, వివిధ కార్యక్రమాలుంటాయని తెలిపారు. మధ్యాహ్నం 12 గం. లకు శ్రీకృష్ణ జన్మాష్టమి పోటీలలో విజేతలకు జిల్లా కెలెక్టర్, జిల్లా ఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, అలాగే ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గం. లకు ఉట్టి ఉత్సవము, అనంతరం వాహన సేవ, తెప్పోత్సవం, శ్రీకృష్ణ లీలామృత ప్రవచనము, రాత్రి 10.30 గం. లకు శ్రీశ్రీ రాధాగోపీనాథులకు మహాకుంభాభిషేకము, మహాప్రసాద వితరణ ఉంటాయని వారు వివరించారు. ఇస్కాన్ సంస్థాపకాచార్యులు శ్రీల ప్రభుపాదుల వారి ఆవిర్భావ మహోత్సవము సందర్భంగా ఈనెల 27వ తేదీ ఉదయం 9. గంటలకు మహా అన్నప్రసాద వితరణ ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమా లలో భక్తులు పాల్గొని దేవాదిదేవుడు శ్రీకృష్ణ భగవానుని కృపకు పాత్రులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 0883 2442277, 9295010004 సంప్రదించవచ్చన్నారు.

# అత్యాచార దుండగులను కఠినంగా శిక్షించాలి



## వైద్యులకు భద్రత కల్పించాలి

ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా లో 31 సంవత్సరాల జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్య సభ్య సమాజం తలదించుకునేలా ఉందని పామూరు పట్టణ వైద్యులు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేసి, చేస్తున్న ధర్నాలు రాస్తారోకోలు లో భాగంగా పామూరు లోని ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, ఆశాలు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రాణాలు పోసే డాక్టర్లపై అత్యాచారాలు, హత్యలు జరగడం శోచనీయమని అన్నారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించి, వైద్యులకు భరోసా కల్పించాలని వారు అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను కట్టిన కఠిన తరం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, డాక్టర్ చెన్న కృష్ణయ్య, డాక్టర్ గద్దె ఏడుకొండలు, వై శ్రీనివాసులు, డాక్టర్ వెంకట్ కాలే, డాక్టర్ కొట్టే సురేష్, డాక్టర్ టి రమాదేవి, దీక్షితులు, మల్లికార్జున్ రెడ్డి, సుభాని, మీసాల శ్రీకాంత్, డాక్టర్ రవళి ప్రియాంక, కోటపాటి కార్తీక్, నయుం, హెచ్ ఈ ఓ బ్రహ్మానందం, రియాజ్,పలువురు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 20 నుంచి ఆధార్ స్పెషల్ క్యాంపులు

తనకల్లు, (శుభోదయం న్యూస్):ఈ నెల 20 నుంచి 24 వరకు అంగన్వాడీలు, స్కూళ్లు, కాలేజీలు, సచివాలయాల సెంటర్లలో ప్రభుత్వం ఆధార్ క్యాంపులు నిర్వహించనుంది. కొత్తగా ఆధార్ కార్డు నమోదు, ఐదేళ్లు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన వారికి బయోమెట్రిక్ అప్‌డేట్, పేరు, చిరునామా, మొబైల్ నంబర్ మార్పు వంటి సేవలను అందించనున్నట్లు పేర్కొంది. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలనికోరారు.

# అవినీతిమయంలో జీవీఎంసీ

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు, సిబ్బంది చర్య తీసుకోవాలంటున్న ప్రజలు




ఉమ్మడి విశాఖ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):గాజువాక నియోజకవర్గం జోనల్ 6 జీవీఎంసీలో అవినీతికి అవధులు లేకుండా పోయింది. జోనల్ కమిషనర్ అధికారులు సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయినా సరే వీరి పద్ధతి మాత్రం మారడం లేదు. జీవీఎంసీలో ప్రతి ఒక్కఅధికారి నుంచి సిబ్బంది వరకు వీళ్ళు చేసే పనులు మహా యజ్ఞం. ఇలాంటివి అమాయకమైన ప్రజలకి అధికారి పర్మిషన్ కావాలంటే ముడుపులు పడాల్సిందే.. అంతేకాకుండా భవన నిర్మాణాలకు కూడా ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొట్టేస్తున్నారు. వీరి పర్మిషన్ ఇచ్చినట్టుగా దొంగ ల్యాండ్ ఫోన్ పర్మిషన్ లెటర్ ఇచ్చినట్టు జీవీఎంసీ స్టాంప్ వేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. రోజుకు కొన్ని వేల భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద భవనాలు ఇవే కాకుండా కాంట్రాక్టుల దగ్గర రూ.లక్ష కలెక్షన్ లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. డెత్ సర్టిఫికెట్ కానించి గవర్నమెంట్ నిధుల్ని అన్ని జేబులో నింపుకొని కొల్లగొట్టేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ అధికారులు సిబ్బంది అంతేకాకుండా ప్రతి ఒక్క జీవంసి పరిధిలో ప్లానింగ్ సెక్రటరీ కానించి కమిషనర్ వరకు అంత హాయం.. వీలు చేసే అరాచకాలు ఎన్నో.. గాజువాక పరిధిలో ఉన్న జోనల్ జీవీఎంసీ జరుగుతోంది. నిర్మాణ యజమానులు ప్లానింగ్ సెక్రటరీ అధికారులు, సిబ్బందిని పిలిచి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, అందుకే ప్లానింగ్ సెక్రటరీ మాత్రం దజ్జాగా ముడుపులు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని ముంచేస్తున్నారు. ఎవరైనా పత్రిక విలేకరులు గట్టిగా మాట్లాడితే వారికి మెమోలు చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు, సిబ్బందిపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రక్షించే చేతులకు.. రక్షణ ఎక్కడ?

## - వైద్యురాలి హత్యపై వైద్యుల నిరసన




రెంటచింతల, (శుభోదయం న్యూస్):కోల్ కతాలో పీజీ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ రెంటచింతలలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఎన్.కృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, రమాదేవి, హేమ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపర్వైజర్లు,ఎంఎల్ హెచ్ పీ,ఏఎన్ ఎం లు,ఆశా వర్కర్లు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి నుంచి ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో హత్యకు గురైన వైద్యురాలు మౌమిత కుటుంబానికి మద్దతుగా దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై దురాగతానికి పాల్పడిన మృగాళ్లను కఠినంగా శిక్షించాలన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన వారిని ప్రభుత్వాలు ఉపేక్షించరాదన్నారు. రక్షించే చేతులకు.. రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ర్యాలీలో సూపర్వైజర్స్ కోటేశ్వరరావు, ఆంజనేయులు, నిర్మల, స్టాఫ్ నర్స్, మహంకాళి మేరీ ప్రశాంతి తదితర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 17వ తేదీన వైద్య సిబ్బంది చేస్తున్న 24 గంటల సమ్మెకు.....

## ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ సంపూర్ణ మద్దతు

## ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలి - మారెళ్ల సుబ్బారావు



ఒంగోలు, (శుభోదయం న్యూస్):మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ..కోల్ కతాలో ఆర్.జీ.కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీలో ఉన్న %జూస్త్ర% రెండవ సంవత్సరం చదువుతున్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి, పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం చేయాలి.దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న ఆర్ జి కర్ వైద్య కళాశాల ఆసుపత్రి విద్యార్థులు, వైద్యులపై ఆగస్టు 14వ తేదీ రాత్రి రౌడీముకల దాడులను నిరసిస్తున్నం.ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి,సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి,నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు (ఉరిశిక్ష ) పడేలా చూడాలని,ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.వైద్య విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాల్లో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ పాల్గొని మద్దతు తెలుపుతూ ఉన్నదని తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా...

## రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో హిందు సంఘాల ఐక్య వేదిక బంద్




రామగుండం, (శుభోదయం న్యూస్ ):బంగ్లాదేశ్ దేశంలో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులను నిరసిస్తూ శనివారం రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో హిందు సంఘాల ఐక్య వేదిక బంద్ నిర్వహించింది. ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు రామగుండం, ఎన్‌టీపీసీ, టింక్లయిన్‌కాలనీ, గోదావరిఖనిలోని వ్యాపారకూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. చాలా మంది వ్యాపారులు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో, ర్యాలీలో పాల్గొన్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ నుంచి లక్ష్మీ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానచౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో పలువురు వక్తలుమాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడిని ముక్తకంఠంతో ఖండిరచారు. గతంలో బంగ్లాదేశ్‌లో బంగ్లా భాషను మార్చి ఉర్దు అధికార బాష చేయాలని చూస్తే, ఉర్దు భాషను వ్యతిరేకిస్తూ ఎంతో మంది తిరుగుబాటుదారులను సైన్యం అణిచివేస్తూ, చంపుతుంటే భారత ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ పేర ఆపరేషన్ నిర్వహించి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్య దేశంగా మార్చేందుకు సహకరించిందన్నారు. తిరిగి మళ్లీ కొంత మంది కుట్ర దారులు ఉద్దేశ్యపూర్వకంగా మళ్లీ బంగ్లాదేశ్‌లో అల్లర్లు సృష్టించి మళ్లీ మత రాజ్యంగా మార్చాలని చూస్తున్నారని, అందుకే అక్కడి హిందువులను చంపుతున్నారన్నారు. వెంటనే భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్కడి హిందువులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, హిందువాహిణి, పలుకుల సంఘాలు, పార్టీల నాయకులు కోట రవీందర్, మహంకాళి స్వామి, సోమవారపు లావణ్య అరుణ్ కుమార్, కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంతు, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, తిరుపతి, సంపత్, బెందె.నాగభూషణం గౌడ్,రాజు, ఐలయ్య, బండారి రాయమల్లు, శ్రీధర్, కిశోర్, రాజేష్ శర్మ, ప్రశాంత్, మానస్, సునీల్, లాలా శర్మ, మేరుగు గట్టయ్య,కనకరాజు, టింకు, వీరేశం, గోకుల్ యూత్ అధ్యక్షులు గౌళికార్ రాము, లక్ష్మీయూత్ సభ్యులు పాల్గొన్నారు.



# జూనియర్ లైన్మెన్ గా ఉద్యోగం చేస్తున్న వారికి అసిస్టెంట్ లైన్మెన్ గా ప్రమోషన్ పత్రాలు అందజేత




రామగుండం,(శుభోదయం న్యూస్ ): గోదావరి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ,గోదావరిఖని ఈస్ట్, గోదావరిఖని వేస్ట్ ,మార్కండేయ కాలనీఏ పీజీ సెంటర్ సెక్షన్లలో జూనియర్ లైన్మెన్ గా ఉద్యోగం చేస్తున్న వారికి అసిస్టెంట్ లైన్మెన్ గా ప్రమోషన్ పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడిఈ- అడిచర్ల శ్రీనివాస్, ఏఈ ఎస్ హరీష్, మహిపాల్ రెడ్డి, సంపత్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. 1104 యూనియన్ మంథని డివిజన్ పరిధిలో ఉన్న 1104-యూనియన్ సభ్యులందరికీ జూనియర్ లైన్మెన్ నుండి అసిస్టెంట్ లైన్మెన్ గా పదోన్నతి పొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. జిల్లా అధ్యక్షులు -కొవ్వూరు వెంకటరాజం., మంథని డివిజన్ ప్రెసిడెంట్ - పూర్ణచందర్ మంథని డివిజన్ సెక్రెటరీ- రఘుపతి రెడ్డి .పెరటి ,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ -అంజన్న మరియు అడిషనల్ సెక్రటరీ మహంకాళి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు శ్రీ శారద హై స్కూల్



తనకల్లు, (శుభోదయం న్యూస్): క్రమశిక్షణకు మారుపేరుగా, విద్యార్థుల విజయ సాధనలో తనకి ఎవరు సాటి రారని శ్రీ శారద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సనత్ కుమార్ అన్నారు. తమ విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంక్ వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జె. నాగలక్ష్మి 591మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని ఆయన అన్నారు. 500 మార్కులకు పైన 24 మందికి వచ్చాయని, 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 40 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు రాసి స్థాయి ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి , విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి లోకేష్ ను కలిసిన కందికుంట

## కదిరిలోని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ



తనకల్లు, (శుభోదయం న్యూస్): కదిరిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి నారా లోకేష్ ను శుక్రవారం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలిశారు. ఆయన మాట్లాడుతూ కదిరిలో వైసిపి హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను మా ప్రభుత్వంలో పూర్తి చేస్తామని కదిరిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు తామని ఆయన అన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం, (శుభోదయం న్యూస్): రామగుండం నగర అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి విస్తృతంగా



పర్యటించారు. రామగుండంలోని 14వ డివిజన్ లక్ష్మీపురంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల



వ్యవధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని, ముందుగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు రామగుండం లోని రమేష్ నగర్ లో ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యార్థిణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్ గురుకులాన్ని మరో భవనానికి షిఫ్ట్ చేయాలని, సమీపంలో మరో అద్దె భవనం చూడాలని అధికారులకు సూచించారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్పొరేషన్ తరపున సంపూర్ణ సహకారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్‌ఈ శివానంద్, ఈఈ రామణ్, రెవెన్యూ ఇంచార్జి రాజలింగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన దళిత సంఘాల నాయకులు



గోదావరి(శుభోదయం న్యూస్ ):రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో.. ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆహార విషయంలో.హాస్టల్ లో మెనూ ప్రకారం పిల్లలందరికి కాంట్రాక్టర్ నాణ్యమైన ఆహారం పెట్టడంలో విఫలం అవ్వడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందుల పడుతున్నారు.అలాగే..కూరగాయలకు సంబంధించిన కాంట్రాక్టర్ నాశిరకమైన కూరగాయలను పెడుతుండడం వలన పిల్లలకు వాంతులు అయ్యే పరిస్థితి నెలకొన్నది. హాస్టల్ లో సరైనా బాత్రూం లను సుబ్రపర్చకుండా దుర్వాసన వస్తుందని.అలాగే ఇక్కడి హాస్టల్ లోతగినన్ని రక్షణ చర్యలు ఏ మాత్రం చేపట్టడం లేదని మరియు సప్తగిరి కాలనిలోవున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ హాస్టల్ కు వెళ్ళాలంటే.. సరైనా రోడ్డుదారి, మరియు స్ట్రీట్ లైట్ లేక పోవడం.హాస్టల్ చుట్టు పరిశుభ్రత లోపించడం వలన విపరీతమైన దోమలతో..పిల్లలు అనేక జబ్బులు పడుతుండడం వలన పిల్లలు ఎక్కువ రోజులు, ఇంటికే పరిమితం అవుతున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈసమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఆ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని దీనికి సంబంధించిన హాస్టల్ కాంట్రాక్టర్ ల పై తక్షణమే..తగు చర్యలు తీసుకొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కనుకుంట్ల రమేష్,మద్దెల దినేష్, ఈదునూరి నర్సింగ్, రామచందర్ మరియు ఎఐటీయుసి నాయకులు గౌస్,తదితరులు పాల్గొన్నారు

## ఈశ్వర కృప వృద్ధాశ్రమమును తనిఖీ చేసిన జిల్లా సంక్షేమాధికారి శ్రీ రవూష్ ఖాన్



గోదావరి(శుభోదయం న్యూస్ ): వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమమును" జిల్లా సంక్షేమాధికారి శ్రీ రవూష్ ఖాన్ సందర్శించి తనిఖీ చేశారు, ఆశ్రమ' గదులను, వంటగదిని మరియు




బాతరూములను కూడా పరిశీలించి ఆశ్రమ శుభ్రత పట్ల సంతృప్తిని వెలిబుచ్చినారు. ఈ సంధర్భంగా ఆశ్రమ వాసులతో మాట్లాడుతూ శ్రీ సంక్షేమాధికారి వృద్ధులు ఆరోగ్యాన్నికోవాలని, పరిశుభ్రత పట్ల శ్రద్ధ కలిగి ఉండాలనిసూచించారు. ఆశ్రమము మాన్ని సందర్శిస్తున్న డాక్టర్ గురించి ఆయన వాకబు చేసినారు. ఆశ్రమ నిర్వాహణ పట్ల సంతృప్తిని, సంతోషాన్నివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆశ్రమ అధ్యక్షులు పి.టి.స్వామి డైరెక్టర్ గంట సత్తయ్య మాధవరెడ్డి, గీతా రాణి బట్టల వెంకటయ్య, జోకీ సత్యనారాయణ మరియు సలహాదారు శ్రీ సీతారారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




గోదావరి(శుభోదయం న్యూస్ ):గంజాయి డ్రగ్స్ మారక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ డ్రగ్స్ రహిత ప్రాంతంగా గోదావరిఖని పట్టణాన్ని నిర్మిద్దామని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ గారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి సాగర్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్ , గంజాయి మారక ద్రవ్యాలను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం వాల్ పోస్టర్లను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కూడా ఢిల్లీ నుండి గల్లీ వరకు అన్ని ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంతో మంది యువత గంజాయికి బానిసలు అవుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఐలు, డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గంజాయి రహిత పారిశ్నామిక ప్రాంతాన్ని నిర్మించడానికి తమ వంతుగా కృషి చేయడంలో భాగంగా ఈరోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడదామని నినాదంతో యువతను ఆలోచింపజేసే విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత సమాజ పరిస్థితులలో గంజాయి డ్రగ్స్ కు బానిస అయిన యువత అంతా కూడా చెడు మార్గంలో వెళ్తూ హత్యలు హత్యాచారాలు చేయడానికి కూడా వెనకాడడం లేదు కాబట్టి పెద్దపల్లి జిల్లా యువతతో పాటు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న యువత వారి తల్లిదండ్రులు మేధావులు అందరూ కూడా డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణానికై చేస్తున్న ఈ పోరాటానికి మద్దతుగా ఉంటూ యువత యొక్క భవిష్యత్తును వారి ఆశలను కాపాడే క్రమంలో భాగస్వాములు కావాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు. అదే విధంగా యువత తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు వారి పిల్లల యొక్క మానసిక పరిస్థితులను వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారిలో ఎటువంటి మానసిక పరిస్థితులు భిన్నంగా కనిపించిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ఎప్పటికప్పుడు వారి అభిరుచులను అలవాట్లను గమనిస్తూ ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు గోషిక ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు కృష్ణ శివకుమార్, సూర్య, ఐలు గోదావరిఖని ఏరియా కమిటీ కార్యదర్శి ఆసంపల్లి రవీందర్, నాయకులు ప్రదీప్, లింగస్వామి షాన్వాస్, శ్రీనివాస్, వరలక్ష్మి, శ్రీలత, రజిత, మహేందర్, సంతోష్, తిలక్, మురళి పాల్గొన్నారు.

## రామగుండం గురుకుల కళాశాలల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్



రామగుండం, (శుభోదయం న్యూస్): సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్, మేయర్ రామగుండంగ గురుకుల కళాశాల సమస్యల పరి ష్కారం కోసం నూతనంగా ఎన్నికైన పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్ క్రాంతి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, సెక్రటరీ సతీష్, ట్రెజరర్ రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు స్వాతి, అడ్వైజర్స్ భాగ్యలక్ష్మి, తిరుమల, శ్రీనివాస్, శంకర్, దుబ్బయ్య, మంగ, యమున గార్లు, కలెక్టర్ గారికి, అడిషనల్ కలెక్టర్ గారికి, మేయర్ గారికి, కమిషనర్ గారికి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్‌కు సమస్యలపై వినతి పత్రం ద్వారా తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ చేసి హాస్టల్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి కమిషనర్‌తో మాట్లాడారు. స్పందించిన కలెక్టర్ గారు, కమిషనర్ గారికి మెయిల్ ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలి అని తెలిపారు . కమిషనర్ గారు ఈ




సమస్యలపై దృష్టి సారించి గురుకుల పాఠశాల, కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మాధవితో మాట్లాడి కళాశాలలో కలియతిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు జెసిబిని పంపించి, అక్కడున్న పరిసరాలను పరిశుభ్రం చేయించి, లైటింగ్ ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఉన్న రోడ్డు గుంతలపై దృష్టి సారించి, త్వరలోనే పూడ్చిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. సమస్య తెలియజేయడంతో స్పందించిన గౌరవ శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, కలెక్టర్ కోయ శ్రీ హర్షగారికి, అడిషనల్ కలెక్టర్ గారికి, మేయర్ గారికి, కమిషనర్ గారికి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి గారికి, స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ గారికి పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, మరియు పేరెంట్స్ కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో జెసిబితో శుభ్రపరిచిన ప్రదేశాన్ని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మాధవి గారు, కార్పొరేటర్ కన్నూరి సతీస్ కుమార్, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్ క్రాంతి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, సెక్రటరీ సతీష్, ట్రెజరర్ రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు స్వాతి, అడ్వైజర్స్ భాగ్యలక్ష్మి, తిరుమల, శ్రీనివాస్, శంకర్, దుబ్బయ్య, మంగ, యమున గార్లు తదితరులు పరిశీలించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను సందర్శించిన ఎమ్మెల్యే



హనుమంతుని పాడు, (శుభోదయం న్యూస్):మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను మండల సర్వసభ సమావేశం సందర్భంగా విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించారు. ఇంచార్జి ప్రిన్సిపల్ దంపతులు ఇందిరా సుహాసిని, కత్తి తిరుపాల్ పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పాఠశాలలో ఉన్న బాలికలకు ఫ్లోరిన్ సమస్య ఉన్నందున ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని,గత ప్రభుత్వంలో మంజూరైన జూనియర్ కళాశాల కొంతమంది రాజకీయ నాయకుల వలన రద్దయినదని దానిని తిరిగి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోగలరు అని,పాఠశాల చుట్టూ చిల్ల చెట్లు,పిచ్చి మొక్కల వలన పాములు, విష సర్పాలు పాఠశాలలో సంచరించుటకు అవకాశం ఉన్నందున చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, విద్యుత్తు లైను సమస్యను తీర్చగలరని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అత్యవసరమని అది మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హాస్టల్లో ఉండి చదువుతున్న బాలికలకు నా వంతు సహాయంగా ఒక పూట సన్న బియ్యంతో కూడిన భోజనం నా సొంత నిధులు వెచ్చించి భోజనం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో చదువు మీద శ్రద్ధ వహించి చదివినట్లయితే మంచి ఫలితాలు సాధిస్తారని పాఠశాలను నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, బూసి రామకోటి రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు, క్రిమిసంహారక మందులు సబ్సిడీతో అందించండి...

### బీ.జే.పీ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్



నంబులపూలకుంట (శుభోదయం న్యూస్ ):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్ ఆధ్వర్యంలో నంబులపూలకుంటలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కదిరి నియోజవర్గంలో అన్ని మండలాల్లో వర్షం విరివిగా కురవగా వంకలు ,వాగులు, చెరువులు,పొంగిపొర్లుతున్నాయని కావున రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు అంతర పంటలు వేసుకోవడానికి 100% సబ్సిడీతో విత్తనాలు ఇస్తే బాగుంటుంది అని మరియు బిందు సేద్యం కొరకు డ్రిప్పు పరికరాలు 90% సబ్సిడీతో విడుదల చేయాలని అలాగే క్రిమిసంహారక మందులు, అదే సబ్సిడీతో రైతులకు కావలసిన పనిముట్లు, పరికరాలు ఇవ్వాలని రైతులు రెండు సంవత్సరాలుగా పంటలు పండక, వర్షాలు రాక, పంటలు వేయక, ఒకవేళ పంటలు వేసిన, పంటలు ఎండి, రైతు నష్టపోవడమే జరిగినది కానీ రైతుకు ఎటువంటి ఆదాయం రెండు సంవత్సరాలుగా రాలేదు. మన దేశంలో 70 శాతం ప్రజలు మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కావున రైతు ఎంత ముఖ్యమో, దేశానికి ఎంత అవసరమో తెలుస్తున్నది. దేశానికి సగం ఆదాయం రైతువలనే ఉన్నది. రైతు దేశానికి వెన్నెముక లాంటివాడు. కావున రైతుకు 100% సబ్సిడీలో అంతర పంట వేసుకోవడానికి మొక్కజొన్న, జొన్న ఆముదం, కంది, పెసర, ప్రొద్దుతిరుగుడు, రాగి, మినిములు ఇలాంటి విత్తనాలు రైతులకు తొందరగా ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## ఎవరూ లేని వారికి అండగా ఉంటున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, (శుభోదయం న్యూస్):మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాసవ ఖంటున్న మాయకుంట్ల లక్ష్మన్న (80 సం") అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. మృతుడికి భార్య ఇంతకుమునుపే చనిపోగా వారికి కుమారులు కానీ కూతుళ్లు కానీ లేకపోవడంతో అన్న కొడుకు మాయకుంట్ల నరసింహ దగ్గర ఉండగా శనివారం ఉదయం చనిపోవడం జరిగిందని పాడే మోయడానికి ఎవరూ లేరని యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి మాయకుంట్ల లక్ష్మన్న అంతిమ కార్యక్రమం వారి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. బంధువులు ఎవరూ లేని వారికి అయిన వాళ్లు అందరూ మీరేనని మాయకుంట్ల నరసింహ యాడికి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ,చింతా నరసింహ, సాయివరపు నాగరాజు, మెటికల చెన్నయ్య, పల్లా ఆంజనేయులు, సాకరే శంకరప్ప, టీ.లక్ష్మీకాంతమ్మ కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది.

## ఉప్పలపాడు కోనలో హొయలొలికిస్తున్న జలపాతం




యాడికి, (శుభోదయం న్యూస్):మండల కేంద్రం నుంచి12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉప్పలపాడు కోన లో జలపాతం కనువిందు చేస్తున్నది. శుక్రవారం రాత్రి కర్నూలు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకి అనంతపురం జిల్లా యాడికి మండలం ఉప్పలపాడు వద్ద ఉన్న కోనలో జలపాతం దాదాపు 300 అడుగుల ఎత్తు నుంచి శివుని గుడి ముందర ఉన్న కోనేరులో పడుతూ చూపరులకు కనువిందు చేస్తున్నది. శివుని గుడి వెనకాల ఉన్న జలపాతం లో కూడా నీరు దాదాపు 500 ఆడుగుల ఎత్తు నుంచి పడుతూ చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నది. ఈ అందాల జలపాతాలను తిలకించేందుకు పర్యాటకులు, భక్తులు పెద్ద ఎత్తున ఉప్పలపాడు కోనకు చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రతి సంవత్సరం వర్షాకాలం జలపాతం కనువిందులు చేస్తూడడంతో పర్యాటకులు చాలామంది ఉప్పలపాడు కోన కు పయనం అవుతుంటారు. కానీ పర్యాటక శాఖ అధికారులు కానీ దేవాదాయ శాఖ అధికారులు కానీ అక్కడ తగిన రీతిలో వసతులు సమకూర్చకపోవడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కోనలో ఉన్న గుహలు కూడా పర్యాటకులకు కనువిందు చేసేలా ఉన్న వాటిని అభివృద్ధి పరచకపోవడంతో కనుమరుగవుతున్నాయి. ఏదేమైనా అధికారులు పర్యాటకం పైన దృష్టి పెడితే బాగుంటుందనేది భక్తులు మరియు ప్రజలకోరిక ఆ మేరకు ఎవరైనా అధికారులు స్పందిస్తారేమో వేచి చూడాలి...

## మహోన్నత విద్యావేత్త శారదారావు : మంత్రి కందుల దుర్గేష్




రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్):జి.యస్.కె.యం లా కళాశాల ఫౌండర్ శారదరావు విగ్రహావిష్కరణ నా చేతుల మీదుగా జరగడం ప్రత్యేకమైన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర పర్యటన సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడింగొయ్యి గ్రామం జి.యస్.కె.యం లా కళాశాలలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక



సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై, కళాశాల ఫౌండర్ శారదరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ న్యాయ కళాశాల ప్రారంభానికి ముందు రాజమహేంద్రవరంలో విద్యావ్యాప్తి సక్రమంగా లేని రోజులుండేవని, పక్కనే ఉన్న భీమవరం, ఏలూరులో డిఎన్ఆర్, సి ఆర్ రెడ్డి కళాశాల వంటి ప్రైవేటు విద్యా సంస్థలు అప్పటికే విద్యారంగంలో ముందంజలో ఉన్నాయని, రాజమహేంద్రవరంలో విద్యాసంస్థలు లేవని ఈ ప్రాంతపు విద్యాభిమానులందరూ బాధపడుతున్న తరుణంలో వీరేశలింగం పంతులు పేరు మీద పాఠశాలలను, కళాశాలలను ముందుకు తీసుకెళ్లిన విద్యావేత్త మేడూరి సత్యనారాయణ ఒకరైతే , సాంకేతిక పరమైన, న్యాయపరమైన కళాశాలను తీసుకొచ్చేందుకు కృషిచేసిన మరో మహోన్నత విద్యావేత్త శారద హెచ్ రావు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అప్పటి విద్యా శాఖ మంత్రి కేశవరావు పర్యటనలో న్యాయ కళాశాల ఆవశ్యకత, అభివృద్ధి గురించి శారద హెచ్ రావు మంత్రికి వివరించారన్నారు. ఆ రోజుల్లో విద్యార్థులుగా ఉన్న మమ్మల్ని కూడా రాజమహేంద్రవరంలో కళాశాల ఆవశ్యకత మంత్రికి వివరించాలని మాతో శారద హెచ్ రావు చెప్పారని మంత్రి దుర్గేష్ గుర్తుచేసుకున్నారు. తదుపరి రాజమహేంద్రవరంలో న్యాయ కళాశాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఆనాడు ప్రారంభించుకున్న ఈ న్యాయ కళాశాల దిన దిన ప్రవర్ధమానం చెందుతూ అనేక మంది లా విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని న్యాయ శాస్త్రంలో పట్టభద్రులై బయటకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. న్యాయం కోసం పేదల పక్షాన నిలబడిన కొప్పర్తి సుబ్బారావు కూడా ఈ కాలేజీ విద్యార్థే అని మంత్రి అన్నారు. జి.యస్.కె.యం లా కళాశాల రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. సమాజంలో ఇంగ్లీష్ భాష అవసరమైనప్పటికీ మాతృభాషను మర్చిపోవద్దని సాంస్కృత శాఖ మంత్రిగా విన్నవిస్తున్నానని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. మన భాష సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోవద్దన్నారు. ఈ న్యాయ కళాశాల శత వసంతాలపాటు అద్భుతంగా అజరామంగా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు , అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): రాజమహేంద్రవరం సంహిత డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి జీవితాలకు పునర్జన్మను ప్రసాదించేందుకు రక్తదాన కార్యక్రమం చక్కని కార్యక్రమని మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న పలురని మంత్రి అభినందించారు.

## యదేచ్ఛగా సాగుతున్న అనధికార నిర్మాణాలు

### నిద్రావస్థలో పంచాయతి కార్యదర్శి




రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్):బొమ్మూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు ఆటకెక్కాయి. అనుమతులు లేని నిర్మాణాలు, డ్రెయిన్ పై శాశ్వత నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. దీంతో చిన్నపాటి వర్షానికే వీధులన్నీ జలమయమౌతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే రాజమహేంద్రవరం రూరల్



బొమ్మూరు పంచాయతి పరిధిలోకి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. బాలాజీ పేట సెంటర్ నుండి బొమ్ముూరు సెంటర్ వరకు డ్రైనేజ్ పై శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేయటంతో పూడికలు చేపట్టేందుకు వీలులేక ఎక్కడి చెత్త అక్కడే పూడిపోయి ఉండటంతో చిన్నపాటి వర్షానికే బాలజీపేట వీధులన్ని జాలమయమౌతున్నాయి. దీంతోపాటు అనధికార నిర్మాణాలు చేపట్టినప్పటికీ పంచాయతీ అధికారి నోరు మెదపకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. దీనికితోడు షాపుల యజమానులు మురుగు కాల్వలపై శ్లాబులు వేసి ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నా రు.

# తంటికొండ వెంకన్న సన్నిధిలో శాంతి కల్యాణం నిర్వహించిన జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు

## హాజరైన జగ్గంపేట శాసనసభ్యు లు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



తూర్పు గోదావరి జిల్లా (గోకవరం) (శుభోదయం న్యూస్) : గోకవరం మండలం తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు శాంతి కల్యాణం నిర్వహించారు. తంటికొండ దేవస్థాన మాజీ చైర్మన్ బద్ధిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలోఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని, కళ్యాణాన్ని కనులారా తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం రెండవవారం శని త్రయోదశి పురస్కరించుకొని భక్తులు కొండకు పోటెత్తారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఈ శాంతి కళ్యాణం నిర్వహించామని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంతం అంతా పాడిపంటలతో ధన, ధాన్యాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు భోజన సదుపాయాలను ఆలయ అధికారులు దగ్గరుండి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కమ్మ కులానికి కొమ్ము కాస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

## మురమండ గ్రామ ప్రజలు ఆరోపణ



రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్) : రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి గ్రామాల్లో ఉన్న ప్రజల కంటే తమ సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, వారికి కొమ్ముకాస్తున్నారని రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం మురమండ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పైకి అందరికి సంక్షేమ పథకాలు అందరికీ అందాలననే మాట... మాటల్లో తప్ప చేతల్లో లేదని అయన దత్తాత్త గ్రామమైన మురమండ గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. గత రెండు దశాబ్దాల కాలం నుండి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొనసాగుతున్నారని అంతటి సీనియర్ నేత ప్రజల బాగోగులు పట్టించుకోకుండా తమ సామాజిక వర్గానికి చెందిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

### ఎమ్మెల్యే అభినందన సభలో గ్రామస్తులు దూరం...

ఈ మధ్యకాలంలోనే ఎన్నికల్లో ఘన విజయం సాధించుకున్న శుభ సందర్భంలో మురమండ గ్రామంలో స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు సైతం గ్రామస్తులను దూరం పెట్టారని పలువురు ఆవేదన చెందుతున్నారు. మురమండ గ్రామంలో కేవలం వెయ్యలోపు మాత్రమే కమ్మ కులస్తులు ఉన్నారని, వారేసిన ఓట్ల వల్లనే తాను ఎమ్మెల్యే అయ్యారని భ్రమ పడటం, గర్వపడడం సరికాదన్నారు. రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో కమ్మ సమాజక వర్గానికి చెందినవారు అత్యంత తక్కువగా ఉన్నారనే విషయాన్ని ఆయన గుర్తు చేసుకోవాలన్నారు. అందరూ కలిసి ఓటు వేస్తేనే తనకు ఎమ్మెల్యే పదవి దక్కిందన్నారు.

# పెదముషలివాడ జడ్పీహెచ్ స్కూల్లో చైర్మన్ ఎన్నికలో వైసీపీ మద్దతుగా నియమించిన



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన.పెద్ద ముషలివాడ పంచాయతీ పరిధిలో గల, జీల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చైర్మన్ గా ఉరుకూటి సింహాచలం., వైస్ చైర్మన్ గా బొడెం గంగాదేవి. గెలిపెందినారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గెలుపొందిన చైర్మన్ లు మాట్లాడుతూ మీ అందరి సహకారంతో విజయం సాధించడం వల్ల చాలా సంతోషకరంగా ఉంది అలాగే స్కూల్ లో విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి , తోరపడతానని పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని చెప్పడం జరిగింది అలాగే పిల్లల భవిష్యత్తు కోసం పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం విద్యా బోధన ఉపాధ్యాయులు మరింత కృషిగా, ఆశిస్తున్నాను పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల కూడా శ్రద్ధ వహించి పిల్లల భవిష్యత్తును మరింత ఉన్నత స్థాయికి తీర్చే విధానంలో ఈ స్కూల్ పేరు తెచ్చేలా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కూడా వాళ్ళ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధానంలో ముందుండి నడిపిస్తానని.అని అన్నారు ఈకార్యక్రమంలో పెద్ద ముషలివాడ పంచాయతీ సభ్యులు.తేటి దుర్గా .నారపిన్ని సుబ్బలక్ష్మి .మారెంపూడి కనకమాలక్ష్మి .గొంప భవాని .పిల్లా దేవి .గాలి లక్ష్మి .తేలు భవాని .భూపతి కుమారి .కాశిరెడ్డి సత్యనారాయణ .దాలి బోయిన అరుణ .బలిరెడ్డి నూకరాజు . పిల్లా రామలక్ష్మి .మామిడి నర్సమ్మ . కలవాలపల్లి సత్యనారాయణ, ఎలామర్తి బుజ్జి,సునీల్ జోషి, జనారపు ప్రవీణ్, బోడి నగేష్, మార్దుపూడి సందీప్ .తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన 11 మేకలు



ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): మండలం అన్నాసాగర్ తండా కు చెందిన కేతావత్ గోపిసింగ్ గత కొన్ని రోజులనుండి మేకలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన వద్ద గల 48 మేకల్ని ప్రతిరోజు లాగే శుక్రవారం నాడు ఉదయం మేతకు తీసుకెళ్లి సాయంత్రం పూట ఇంటికి వచ్చి తన ఇంటి ముందు గల కొట్టంలో కట్టివేసి రాత్రి వారు తిని పడుకోగా అర్ధరాత్రి రెండున్నర గంటలకు గోపి సింగ్ మెలుకువ రావడంతో తన ఇంటి నుండి బయటకు వచ్చి చూడగా మేకలు ఉన్న కొట్టం తలుపులు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూసేసరికి మేకల్లోని 11 మేకలు కనిపించలేదు. ఎవరో గుర్తుతెలియని దొంగలు తన మేకలను దొంగలించినారని గోపి సింగ్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ మహేష్ తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పశువుల కొట్టాల వద్ద రాత్రి సమయంలో కాపరులను పెట్టుకోవాలని అలాగే వైఫై కెమెరాలను ఏర్పాటు చేసుకొని మొబైల్ కి అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

# ఎన్ టి పి సి లో నీటి సరఫరాకు రెండు రోజులు అంతరాయం




రామగుండం: (శుభోదయం న్యూస్) : పైప్ లైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న కారణంగా ఎన్ టి పి సి హెలిపాడ్ ఉపరితల జలాశయం పరిధిలోని కృష్ణా నగర్, శాలపల్లి, మల్కాపూర్, న్యూ పోరట్ పల్లి, జ%శీ%ఘాల పల్లి తదితర ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు నల్లాల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీ కాంత్ తెలిపారు. ప్రజలు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

# సమీకృత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేపట్టాలి..

## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : బిసీసీఆర్సి కార్డులు , సమీకృత ధృవ పత్రాలు జారీ , పి.జీ.ఆర్.ఎస్., అర్జీలు పరిష్కారం, ఎస్.ఎస్.ఆర్ - 2025 ఓటరు జాబితా పనులు చేపట్టడంలో, సాగులో లేని భూముల క్షేత్ర స్థాయిలో సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి సమీకృత కుల ధ్రువపత్రాలు , సిసిఆర్సి కార్డులు , పి.జీ.ఆర్.ఎస్., అర్జీలు పరిష్కారం , ఎస్.ఎస్.ఆర్ - 2025 ఓటరు జాబితా పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న అర్జీలను అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోమవారం నాటికి నూరు శాతం పరిష్కారం చేయాలని ఆదేశించారు. 187 పెండింగ్ అర్జీలలో రెవెన్యు 158, ఇతర శాఖలు 29 ఉన్నాయన్నారు. కడియం మండలంలో 67, ఆర్డీవో రాజమండ్రి 37, బిక్కవోలు 16, కోరుకొండ 12 ఉన్నాయన్నారు. భూ సమస్యలు, సమీకృత కుల ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర వాటికి చెందినవి ఉన్నాయన్నారు. వాటికి చెంది అర్జి వారీగా ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిష్కారం చేసి సోమవారం ఉదయం ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని పేర్కొన్నారు.మండల స్థాయిలో ప్రతి నెల నాలుగో శనివారం " పౌర హక్కుల సేవా రోజు " నిర్వహించాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఆమేరకు మండల స్థాయిలో ఆయా కమిటి సభ్యులను, పోలీసు అధికారులను , ఇతర సమన్వయ అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను కలుపుకుని వెళ్ళేలా ముందస్తు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రానున్న నెలలో ఎస్.సి., ఎస్టీ కమిషన్ కమిటి జిల్లా పర్యటన నేపథ్యంలో విజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం అయ్యే దిశలో కుల ధ్రువీకరణ పత్రం కోసం 10 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాల్సి గా ఆదేశించారు. పీ వో ఏ యాక్ట్ అమలు చేసే విధానం మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 కి అనుగుణంగా ఆగస్టు 28 నుంచి బిఎల్వోలు ఇంటింటి సర్వే చేపట్టి ఓటర్ జాబితాను సవరణ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్వో లను నిర్ధారించుకుని, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి వాటినీ మెడికల్ లీవు, బదలీలు, గుర్తించి నియోజక వర్గ ఎలెక్టోరల్ అధికారి నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఫోటో గుర్తింపు లేనివి, ఒకే డోర్ నెంబర్ లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి, పేరు మార్పు అయిన పోలింగ్ కేంద్రాల, ఓటర్ల సంఖ్య ఆధారంగా హేతుబద్ధత కలిగి ఉండేలా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కమిషన్ రూపొందించిన మార్గదర్శకా లకు అనుగుణంగా ఎస్-ఎస్ఆర్ 2025 చేపట్టాల్సి ఉందన్నారు. బి ఎల్ వో లు నియామకంలో దివ్యాంగులని నియమించ రాదన్నారు. ఓటరు జాబితా లో హేతుబద్ధత కలిగి ఉండాలని, నిరాకరణ కు చెందిన వాటి రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు.సి సి ఆర్ సి నమోదు పూర్తి చెయ్యాలని, జిల్లాలో ఇప్పటి వరకు 1,04,622 రైతుల వివరాలు నమోదు చేయగా, ఇంకా రాజమండ్రి రాజమహేంద్రవరం 546 , కోరుకొండ 472 , బిక్కవోలు 427 మంది రైతుల వివరాలు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, పెండింగ్ కు కారణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో సాగు భూములలో సాగు కింద రాని సుమారు 15 వేల హెక్టార్ల విస్తీర్ణం ఉందని, వాటిని గ్రామాల వారీ సర్వే నెంబర్ వారీగా గుర్తించి వాటి యదార్ధ స్థితి పై సమగ్ర వివరాలు అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో క్షేత్ర స్థాయి నుంచి డివిజన్ మండల కేంద్రాల నుంచి సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఆర్డిఓ కె ఎల్ శివ జ్యోతి, తాహసిల్దార్లు , ఎలక్షన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన రాముడు, జిల్లా రెవెన్యు అధికారి జి నరసింహులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి పి. పాపారావు, కలక్టరేట్ సూపరింటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండండి ధ్యానచంద్ర ఆదేశాలు



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన 11 నోడల్ ఆఫీసర్లను, 11 పరిశీలన ఆఫీసుర్లు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, అన్న క్యాంటీన్లో వసతులు కానీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కానీ ఎటువంటి సమస్యనా వెంటనే సంబంధిత శాఖలకు తెలియపరచాలని, సమస్యను తెలిపిన వెంటనే ఆ సమస్యను సంబంధిత శాఖధిపతులు 15 నిమిషాలలో పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజు ఉదయం పరిశీలన అధికారులు ఆహారం లో నాణ్యత, ఇస్తున్న టోకెన్లు, క్యాంటీన్లో ప్రజలకు కల్పించిన సదుపాయాలలో సమస్యలు ఏవైనా గమనించినచో వెంటనే తెలియపరచాలని అన్నారు. హెచ్బి కాలనీ అన్న క్యాంటీన్,ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్ గా సతీష్ కుమార్ డి. ఈ.ఈ , పరిశీలన అధికారులు వెల్ఫేర్ సెక్రెటరీలు రమ్యకృష్ణ, సురేష్, గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా జి.ప్రసాద్ టిపిఎస్, పరిశీలన అధికారిగా అశోక రాణి వెల్ఫేర్ సెక్రెటరీ, ధర్నా చౌక్ అన్న క్యాంటీన్కు నోడల్ ఆఫీసర్గా డాక్టర్ రామకోటేశ్వరరావు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ, రామకృష్ణ పతంగి, బావజీపేట అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్ గా వి. శ్రీనివాస్ ఈ ఈ -2, కాసింబి షేక్ - వెల్ఫేర్ సెక్రెటరీ, అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ కు ఎం జగదీష్ ఏ.సి. పి 2-నోడల్ ఆఫీసర్ గా,పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాంబాబు, సింగ్ నగర్ అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ బాబు ప్రభాకర్ రావు, ఏపీఎస్ఆర్ఎంసి హై స్కూల్ అన్న క్యాంటీన్ నోడల్ఆఫీసర్గా ఉమామహేశ్వరి, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రాణి గారి తోట అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ పద్మాను, సాయిబాబా టెంపుల్, నేతాజీ బ్రిడ్జి వద్ద గల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా ప్రవీణ్ చంద్ర డి.ఈ.ఈ, పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ జస్వంత్ ను, పటమట హై స్కూల్ వద్దగల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా సానిటరీ సూపర్వైజర్ సలీం అహ్మద్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాగిణి నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అన్న క్యాంటీన్ నివేదికను ప్రతిపూట ఎనీ టోకెన్ లు ఇచ్చారు, ఆహారం ఎన్నింటికి క్యాంటీన్ వద్దకు వచ్చింది ఏ సమయం నుండి ప్రజలకు టోకెన్ల ద్వారా ఇస్తున్నారు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, హ్యాండ్ వాష్, సదుపాయాలు ఎలా ఉన్నాయి అని నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికను సమర్పిస్తూ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలిచ్చారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



తనకల్లు మండలం (శుభోదయం న్యూస్) : నల్లగుట్టపల్లిలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మరియు వాల్మీకి స్కూల్ అధినేత పవన్ కుమార్ రెడ్డి 10000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ మొత్తాన్ని ముతవల్లి ఇమామ్ మౌజన్ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, నౌషాద్ ,ఫక్రుద్దీన్ సాబ్, మస్తాన్ రెడ్డి , ఇమామ్ సాబ్ చేతుల మీదుగా అందజేశారు. మంచి మనసుతో పేదరికంలో ఆదుకున్న పవన్ కుమార్ రెడ్డి కి ఆ నిరుపేద కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# రైతులందరు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలి



తనకల్లు, (శుభోదయం న్యూస్): మండలంలోని రైతు సోదరులు అందరూ మీ మీ రైతుసేవ కేంద్రం పరిధిలోని రైతులు అందరూ ఈ పంట నమోదును మీ గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని శనివారం పత్రికా ప్రకటన మండల అగ్రికల్చర్ అధికారి శ్రీహరి నాయక్ తెలిపారు.

### ఏవో మాట్లాడుతూ:-

రైతులు ఎవరైతే ఏ పంటైతే వేసుకున్నారో మీ మీ పొలాల్లో మీరు రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి ఈ పంట నమోదు చేసుకోగలరు, ఈ పంట నమోదు సమయంలో రైతులందరూ పట్టాదారు పాసుబుక్కు, సెల్ ఫోను, ఆధార్ కార్డు, తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందికి అందుబాటులో ఉండవలెను ఏదైనా డౌట్లు ఉంటే డైరెక్ట్ గా మీ రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఫోన్ చేసి అడిగి తెలుసుకోగలరు లేదంటే మండల వ్యవసాయ అధికారైన నాకు ఫోన్ చేసినా కూడా మీ సందేహాలు తీర్చగలను కనుక మండల పరిధిలోని రైతు సోదరులందరూ ఈ పంట నమోదు చేయించుకోవాల్సిందిగా కోరుచున్నాను.

# వైద్యురాలిపై హత్యాయత్నం చేసిన నిందితులనకు ఉరిశిక్ష విధించాలి

## కొక్కంటి పీహెచ్సీ డాక్టర్లు,ఆర్ ఎమ్ పీ ఆధ్వర్యంలో నిరసన



తనకల్లు. (శుభోదయం న్యూస్) : కలకత్తాలో ఆర్.జి.కార్ మెడికల్ కాలేజీలో మహిళా వైద్యురాలి మౌమిత పై జరిగిన అత్యాచారం యావత్తు దేశానికే తీరని మచ్చ అని, హత్యకు నిరసనగా మండల పరిధిలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైద్య ఉద్యోగులు ర్యాలీ మరియు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.డాక్టర్లు మాట్లాడుతూ:-ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు వైద్య ఉద్యోగులు అందరూ నల్ల బ్యాడ్జీలను ధరించి కొక్కంటి క్రాస్ లో మానహహారం ఎర్పాటు చేసి నిరసన తెలియజేయడం జరిగినది .శనివారం ఉదయం 6 గంటల నుండి



ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఓపి సేవలు నిలివి వేయవల సిందిగా కోరడం జరిగింది. డాక్టర్ ధర్మరాజు గారు మాట్లాడుతూ:- ప్రజలకు రక్షించే వాళ్లకు రక్షణ లేకపోతే సేవలు ఏ విధంగా చేయాలి, వైద్యులపై అత్యాచారం చేయడం,చంపి వేయడం, దాడులు చేయడం, ఇటువంటి అమానుషమైనటువంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యుల పట్ల అంకితభావంతో రక్షణ కల్పించి వారి సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని బాధిత మహిళకు న్యాయం జరగాలని అప్పటివరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది .ఈ ఘటనలో దోషులకు కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరడం అయినది. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ,మహిళా ఆరోగ్య పర్యవేక్షకురాలు సావిత్రమ్మ ,శిశు సంక్షేమ పర్యవేక్షకురాలు లక్ష్మీదేవి ,ఎం ఎల్ హెచ్ పి లు ,ఆరోగ్య కార్యకర్తలు, జి .ముసల్ రెడ్డి,జి .మోహన్ రెడ్డి, బి. సుబ్రహ్మణ్యం,అలాగే తనకల్లు మండలంలోని ఆర్ఎంపీలు,మరియు ల్యాబ్ టెక్నీషియన్లు, కొక్కంటి పిహచ్ సి,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గిరిజనులకు దుస్తులు పంపిణీ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : పేదలకు సహాయం చేయడంలో వచ్చే సంతోషం ఎంతో సంతృప్తిని మిగులుస్తోందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల మండలం పడమర పిన్నిబోయినవారిపాలెం కాలువ కట్టపై నివసించే గిరిజన కుటుంబాలకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్గనైజేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సుమారు 80 మంది గిరిజనులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారుఇప్పటికి వరుకు ఆపదలలో ఉన్న బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చామని ప్రస్తుతం అధిక సంఖ్యలో గిరిజనుల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేపట్టామన్నారుఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కాలవకట్టాల వెంబడి ఉండే గిరిజన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పారు తాము నిర్వహించే కార్యక్రమాలకు సహాయ సహకారాలు చేసే ప్రతి ఒక్క సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి ట్రెజరర్ జోగి సువర్ణరాజు సభ్యులు తన్నీరు గోపి బండి శ్రీనివాసరావు కందుల శ్రీకాంత్ యలవల శ్రీనివాసరావు యాసం రాజా రమేష్ విన్నకోట శ్రీనివాసరావు నరాలశెట్టి నాగరాజు కొక్కిరాల సతీష్ నూతి శ్రీనుసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ప్రాతమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్...



దోమ, (శుభోదయం న్యూస్) : మోత్కూర్ ప్రైమరీ స్కూల్ లో మూడో శనివారం సందర్బంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం లో పాల్గొన్న ఏఏపీసీ చైర్మన్ దండు రేణమ్మ, ప్రధానోపాధ్యాయులు పందు, విద్యార్థిని, విద్యార్థుల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు..

## పాపన్నగౌడ్ జయంతిని విజయవంతం చేద్దాం




పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ఈనెల 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్బంగా ఆదివారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నీరాజనం అర్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.మండలంలోని గౌడ సోదరులు భారీ ఎత్తున బైక్ ర్యాలీగా హాజరై విజయవంతం చేసి,గౌడ ఐక్యతను చాటలని,మల్లంపేట గ్రామంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించాలని కార్యక్రమ నిర్వాహకులు,మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ తెలిపారు.కాగా సభ్యులు ప్రవీణ్ గౌడ్,మహేష్ గౌడ్,సాయి ప్రశాంత్ గౌడ్,ప్రసాద్ గౌడ్,మచ్చేందర్ గౌడ్,సాయిబాబా గౌడ్,సతీష్ గౌడ్ ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నెట్టింట్లో చెక్కర్లు కొడుతున్న వీడియో




పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : శుభోదయం న్యూస్ : పుట్టగానే తొలిసారిగా తమ కొడుకుని ఇంట్లోకి ఆహ్వానం పలికే ఒక వీడియో నెట్టింట్లో లో చెక్కర్లు కొడుతుంది.హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను,దేశభక్తిని, చిన్నప్పటి నుండే పాటించేలా చిత్రీకరించిన వీడియో అందరినీ ఆకర్షిస్తుంది. అవ్యన్ రాజ్ యూట్యూబ్ ఛానల్ నుండి సనాతన ఎంట్రీ తో వచ్చిన ఈ వీడియో వైరల్ గా మారింది. ఈ కాలంలో పాశ్చాత్య సంస్కృతికి ప్రాధాన్యతను ఇచ్చే వీడియోలే ఎక్కువగా వస్తున్న తరుణంలో ఇలాంటి వీడియో రావడం అద్భుతమని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు.

## యానాదులకు ట్రై కార్ చైర్మన్ ఇవ్వాలి - తిరువీధుల శంకర్ ప్రసాద్

బాపట్ల జిల్లా: (శుభోదయం న్యూస్) : బాపట్ల మహాత్మాజీ పురంలో శనివారంనాడు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మరియు టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్ మరియు నోటరీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మన రాష్ట్రంలో 10 లక్షల జనాభా కలిగిన ప్లైన్ ఏరియా ట్రైబల్ కమ్యూనిటీకి చెందిన వీరికి ఇంకా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓట్లు కూడా లేవని, గవర్నమెంట్ పథకాలు సరిగా అందడం లేదని ఆయన అన్నారు. మా యానాదులకు ఇప్పటి వరకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికి, మా యానాది ప్రజలకు రాజకీయంగా ఎలాంటి పదవులు ఏ పార్టీ ఇవ్వాలేదు. గత గవర్నమెంట్ లో కూడా యానాది కార్పొరేషన్, ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పదవులలో యానాదులకు ఇస్తామని మోసం చేసినారు. . నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకం, టీడీపీ పార్టీతోనే యానాదులకు నాయ్యం, యానాది రాజకీయ ప్రాధాన్యత కలపిస్తారన్న యానాది ప్రజల నమ్మకంతో, యానాది సంఘాలు, కూటమిలు ఎన్ని అటు వైపు తిరిగిన యానాది ప్రజలు టీడీపీ కి, ఎన్ డి ఏ కూటమికి ఓట్లు వేచి గెలిపిచ్చినారు. మా అమాయక యానాది ప్రజకులకు ట్రై కార్ చైర్మన్, ఈసారి యానాదులకు ప్రాధాన్యత కల్పించాలని, అదే విధంగా ఎన్ డి ఏ కూటమి నాయకులు మరియు మా నాయకుడు చంద్రబాబు తప్పనిసరిగా మాకు ప్రాధాన్యత కల్పించి, ఇప్పిచాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో యానాది సంఘం రాష్ట్ర జనరల్ సెకటరీ యాకసిరి అంజిబాబు పాల్గోన్నారు

# నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం,(శుభోదయం న్యూస్) : మహిళలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ సిబ్బందికి తగు సూచనలు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం మరియు గౌరవం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను మరియు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని, కన్విక్షన్ రేటును పెంచాలని డే అండ్ నైట్ బీటులను విస్తరించి సరైన రీతిలో పెట్రోలింగ్ జరిగేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు మరియు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను పెంచి రోడ్డు



ప్రమాదాలను నివారించేందుకు అన్ని రకాల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు, మైనర్ డ్రైవింగ్ చేసే వాహనదారుల యొక్క తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, కాలేజీలు మరియు ముఖ్య ట్రాఫిక్ కూడళ్లలో వద్ద ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, యాంటీ డ్రగ్స్ మరియు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలు, నాటు సారా, గంజాయి మొదలైన అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసేవారిని ఉపేక్షించమని అట్టి వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపాలచాలని ఉత్తర్వులు జారి చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టంకు వచ్చే ఫిర్యాదు లపై నిర్ణీత సమయంలోపు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక నేరాలు జరగకుండా అరికట్టేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని, జిల్లా అంతట ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగడానికి అవకాశం ఉన్న క్రైమ్ ప్రోన్ ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జోనల్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి

### గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు




ఒంగోలు, (శుభోదయం న్యూస్) : కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పూర్తిగా ఖండించడం జరిగింది. సభ్యులు ఆరిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన సదుపాయాలు కల్పించాలని, డాక్టర్లకు రక్షణగా మేము ఉంటామని తెలియపరిచారు. ఒంగోలు పట్టణ సమితి సభ్యులు ఓగిరాల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళపై జరిగిన అత్యాచారాలకు పీనల్ కోడ్ సెక్షన్లు విధించాలని, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని, డాక్టర్లను కాపాడు కావాలని కోరారు. ఒంగోలు సిటిజన్ ఫోరం సభ్యులు కొల్లా మధు మాట్లాడుతూ డాక్టర్లను కాపాడుకోకపోతే భవిష్యత్తులో దెబ్బతింటామని, కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపల్ అండగా ఉండకుండా నేరస్తులకు అండగా వినటం బాధాకరమని తెలియపరిచారు డాక్టర్ రైస్ కాలేజ్ ప్రొఫెసర్ శాంతి గారు మాట్లాడుతూ డాక్టర్లను గౌరవించాలని, ఇటువంటి సంఘటనలో దేశానికి హానికరమని ప్రధానమంత్రి గారు రాష్ట్ర ముఖ్యమంత్రి వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈదుపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ మహిళపై చేసిన అత్యాచారానికి నేరస్తులకు శిక్ష పడే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలియజేశారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

తనకల్లు, (శుభోదయం న్యూస్ ) : తనకల్లు మండల కేంద్రంలో ఈనెల 28వ తేదీ సాదియా క్లినిక్ నందు "ఉచిత గుండె వైద్య శిబిరం "నిర్వహించడం జరుగుతుందని, నిర్వాహకురాలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సాదియా తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని ,గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## వైద్యులు పై దాడి చేసిన రాబందులను కఠినంగా శిక్షించాలి




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ నివారించారు కలకత్తాలో ఒక మహిళ వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం హత్య సంఘటనను ఖండించాలని పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పరవాడ గ్రామంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్: .హారిక. మాట్లాడుతూ నిరంతరము ప్రజలకు వైద్యం అందించే వైద్యులకు సిబ్బందికి రక్షణ కరువైనది. కలకత్తా మహిళ వైద్యరాలు పై జరిగిన అత్యాచార సంఘటన చాలా బాధాకరమైనది. ఈ హింసకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి. వైద్యులు సిబ్బందిపై వేధింపులు హింసకు గురి చేసేవారికి కఠినమైన శిక్షలు అమలుపరిచే పరిచే చట్టాలను తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో డాక్టర్: జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్.సాయిరాం, పీహెచ్ ఎన్. జానకిరామన్, స్టాఫ్ నర్సురాజేశ్వరి,సూపర్వైజర్స్ ఎంఎస్ సతీష్, పివి రత్నం, ఫార్మసిస్ట్ విజయ్ కుమారి, ఎల్ టి అన్నపూర్ణేశ్వరి, ఏఎన్ఎం రత్నం, ఇందిరా, హెల్త్ స్టైంట్స్ శ్రీనివాస్, పి.వి రాజు, ఎమ్. ఎల్. ఎచ్. పి లు ఆశా స్టాప్ వర్కర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న బెల్లం జయంత్ బాబు కుటుంబ సభ్యులు!



టంగుటూరు (శుభోదయం న్యూస్) : టంగుటూరులోని శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మొదటిరోజు శనివారం దక్షిణామూర్తి కాలభైరవ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట లో భాగంగా ప్రత్యేక పూజలు గావించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య దంపతులు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు దంపతులు ప్రముఖ వ్యాపారవేత్త మక్కెన హరిబాబు దంపతులు మరియు మక్కెన పద్మ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది. ఆలయ ప్రదక్షణ ప్రతిష్ట సంకల్ప పూజ అఖండ జ్యోతి ప్రజ్వలన పుట్ట మట్టి తెచ్చుట తదితర దీక్షా దక్షితులతో కూడిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధాన అర్చకులు పోగుల భవాని శంకర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## సోనోవిజన్లో లక్కీడ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేసిన బోండా ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : ఏలూరు రోడ్డు సోనోవిజన్ నందు 2013 ఆగస్టు 15 నుండి- 2024 ఆగస్టు 15 వరకు సోనోవిజన్ లోని విజయవాడలోని వివిధ బ్రాంచీలలో కస్టమర్లు కొనుగోలు చేసినటువంటి వస్తువులకు గిఫ్ట్ కూపన్ల రూపంలో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతా ఉన్నదని. ఈ లక్కీ డ్రా విజేతల బహుమతి అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, విచ్చేసి లక్కీ డ్రాను తీయడం జరిగినది. ఈ లక్కీ డ్రాలో 1%ర్% బహుమతి,2వ బహుమతి 3వ్ బహుమతి,4వ బహుమతి బోండా ఉమ, చేతుల మీదగా అందించడం జరిగినది, మొదటి బహుమతిగా హుండాయ్ అమేజ్ కారును, రెండవ బహుమతిగా 55 ఇంచెస్ ఎల్ఈడి టీవీ, మూడవ బహుమతిగా రిఫ్రిజిరేటర్, నాలుగవ బహుమతిగా వాషింగ్ మిషన్ ను కోపంలో బోండా ఉమా తీసి విజయతలకు ఫోన్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. 1990 దశకంలో అప్పట్లో విజయవాడ నగరంలో చిన్న షాపుగా ప్రారంభించిన టువంటి సోనోవిజన్ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అనేక వందల బ్రాంచులతో కస్టమర్ల ప్రేమ ఆప్యాయతలు చోరకున్న కంపెనీ సోనోవిజన్ అని, ఈరోజు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కన్స్యూమర్ షోరూమ్ గా ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా ఇంతటి ఘన విజయానికి కారణమైన సోనోవిజన్ మేనేజ్మెంట్కు వారి స్టాఫ్ కు వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు తాను 2014 నుండి 19 దాకా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా లక్కీ డ్రాకు విచ్చేసి బహుమతులు అందించే వాడినని ఇప్పుడు కూడా లక్కీ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా ఉందని బొండా ఉమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోనోవిజన్ భాస్కర్ మూర్తి, మేనేజర్ రవి,ఘంటా కృష్ణమోహన్,మాచర్ల గోపి,తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో జూనియర్ డాక్టర్ని హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి.....



పరిగి, (శుభోదయం న్యూస్) : ఈనెల తొమ్మిది తారీకున ఆర్జీకర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్ ని అన్యాయంగా పైశాచికంగా కొట్టి అత్యాచారం చేసి చంపేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కోరారు డాక్టర్ సౌజన్య. పరిగిలో ఉన్నటువంటి డాక్టర్లు మెడికల్ అసోసియేషన్ స్వచ్ఛందంగా మెడికల్ షాపులను ఆస్పటలను బందు చేసి ర్యాలీ తీసార్. 24 గంటలు ఓపి సేవలను నిలిపివేశారు. నేటి సమాజంలో ఇంకా మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలు జరుగుతా ఉంటే మహిళలు ఎలా బ్రతకాలి అని ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో మంచి చదువులు చదువుతూ ఉంటే డాక్టర్లు ఈ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం ఉన్న డాక్టర్లని ఇలా చంపితే భవిష్యత్తులో ఎలా ఉంటుంది. డాక్టర్ల చదువులు చదవాలంటేనే భయపడుతుంటారు మహిళలు. మహిళలపై అత్యాచారాలు చేసిన దౌర్జన్యాలు చేసిన వారిని వెంటనే మరణశిక్ష విధిస్తే మరొకసారి ఇలాంటి విషయాలు పునరావృతం కావని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను వదిలిపెడితే క్రూర మృగాలుగా తయారై రాబోయే తరాలను నాశనం చేస్తారు. మహిళలకు స్థానం లేకుండా చేస్తారు. కాబట్టి ఇలాంటి వ్యక్తులు మరొక మహిళ దగ్గర వెళ్లాలన్న భయపడాలి. అలాంటి చట్టాలను తీసుకువచ్చి చట్టపరంగా శిక్షిస్తే ,ఇంకో మహిళను గాని ఆడపిల్లలను గాని చూడడానికి భయపడతారు. కాబట్టి ఖచ్చితంగా జూనియర్ డాక్టర్ని చంపిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి మరణశిక్ష విధించాలని కోరారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఇలాంటి ఘోరాలు జరగడం చాలా బాధాకరం. ఇలాంటి విషయాలు మళ్లీ జరగకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలి.మానవత్వ విలువలను కాపాడాలి మహిళలకు రక్షణ కల్పించాలి ప్రభుత్వాలు అని కోరడం జరిగింది.

## గంగమ్మ ఆశీస్సులు గ్రామంపై వుండాలి



కావలి, (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం చెన్నారాయునిపాలెంలోశనివారం జరిగిన గంగమ్మతిరునాళ్ల కార్యక్రమంలో కావలిఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావలి నియోజకవర్గప్రజలుసుభిక్షంగా ఉండాలని, అమ్మవారిఆశీస్సులు గ్రామస్తులుకుఎల్లవేళలావుండాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో బోగోలుమండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి సుధీర్, తెలుగు యువత నాయకులు ఆది, స్థానిక నాయకులు వెంకారెడ్డి, కుర్రు కొండయ్య, గోవింద్, తదితరులు పాల్గొన్నారు..

## అనాధ అయిన శివకుమార్ ను ఆదుకుంటానన్న శరతన్న...



పరిగి, (శుభోదయం న్యూస్) : పరిగి నియోజకవర్గం,గండీడ్ మండలం, కొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది సంవత్సరముల శివకుమార్ తండ్రి 6సం.ల క్రితం చనిపోయినారు,శుక్రవారం రాత్రి తల్లి కిందింటి ఆశమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయింది.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి,ఆర్థిక సాయం అందించి,తల్లిదండ్రులను కోల్పోయి అనాధ అయిన బాబును పరామర్శించి తనకు అవసరమయ్యే ఆహారం,విద్య,వైద్యం తాను అందిస్తానని హామి ఇచ్చిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

### శాంతియుత నిరసన దీక్షకు

## మద్దతు తెలిపిన శరతన్న...



కుల్కచర్ల, (శుభోదయం న్యూస్) : పరిగి నియోజకవర్గం,కులకచర్ల మండల కేంద్రంలో బంగ్లదేశ్ లో నెలకొన్న హింసాత్మక పరిస్థితులు, హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని ఖండిస్తూ ఈ రోజు ఆంజనేయస్వామి దేవాలయం నుండి స్వామి వివేకానంద చౌరస్తా వరకు తీసిన నిరసన ర్యాలీకి మద్దతు తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరతన్న..

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినులు ఉపాధ్యాయులకు మరియు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ సార్ కి మరియు ప్రిన్సిపాల్ రవీందర్ కి సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదా మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శారద ఆమని రజిత రవళి శ్రీవిద్య సరస్వతి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఉంటున్న యువతిని పెళ్లి కూతురిని చేసి సాగనంపి...

### గొప్ప మనసు చాటుకున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు



యాడికి, (శుభోదయం న్యూస్) : రెండేళ్ల క్రితం ఇంటిని వదిలేసి వచ్చి అనాధగా మారిన యువతిని చేరదీసి వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించి శనివారం ఆ యువతీని పెళ్లికూతురుగా సాగనంపి గొప్ప మనసును చాటుకున్నారు యాడికి మండలం రాయలచెరువు లోని లీలావతి వృద్ధాశ్రమ నిర్వాహకులు కృష్ణవేణి, విక్రమ్ లు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోంచేరు పల్లి గ్రామానికి చెందిన రోజా అనే యువతి రెండేళ్ల క్రితం ఇంటిని వదిలేసి వచ్చి రాయలచెరువులో అనాధగా కనిపించింది. యువతి వివరాలను ఆరా తీసిన వృద్ధాశ్రమ నిర్వాహకులు విక్రమ్, కృష్ణవేణిలు ఆ యువతీని చేరదీసి వృద్ధాశ్రమంలో ఆశ్రయము కల్పించి కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కొద్ది నెలల క్రితం యువతి తల్లిదండ్రులు వచ్చి రోజాకు వివాహం నిశ్చయం చేశామని మీ చేతులు మీదే జరిపించాలని వృద్ధాశ్రమ నిర్వాహకులకు విన్నవించుకున్నారు. గొప్ప మనసుతో వారు రోజాను వృద్ధాశ్రమంలో సాంప్రదాయబద్ధంగా పెళ్లికూతురుని చేసి లాంచనాలతో కళ్యాణ మండపానికి సాగనంపారు. వృద్ధాశ్రమంలో తమతోపాటు ఆశ్రయం పొందిన యువతి రోజాను వృద్ధులు ఆశీర్వదించి పంపడం గమనార్హం. కన్న కూతుర్లకి వివాహం చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేటి సమాజంలో వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న యువతిని పెళ్లికూతురిని చేసి లాంచనాలతో సాగనంపిన వృద్ధాశ్రమ నిర్వాహకులు కృష్ణవేణి, విక్రమ్ లను స్థానికులు అభినందించారు.

## ఇల్లు ఖాళీ చేయమని బెదిరిస్తున్నారు ఫిర్యాదు చేసిన బాధితురాలు

విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ :ఫిర్యాది అయిన నల్లూరి చంద్ర లీల, గాంధీజీ కాలనీ గుణదల విజయవాడ నందు నివాసం ఉంటున్నట్లు, 200 చదరపు గజాల ఇంటి స్థలం ఉన్నట్లు, అందులో 4 పోర్షన్ లు ఉన్నట్లు, అందులో ఫిర్యాదు తో పాటు మరో మూడు కుటుంబాలు జీవిస్తున్నట్లు, 2013 వ సంవత్సరంలో ముందు ఉన్న రెండు పోర్షన్ల ఇంటిని తీసివేసినట్లు, వెనుక ఉన్న రెండు పోర్షన్ల ఇంటికి 30 సంవత్సరాల కు సంబంధించిన ఇంటి పన్ను, నీటి పన్ను కొనసాగించ వలసినదిగా చెప్పినట్లు, అయితే 11 సంవత్సరాల తర్వాత సచివాలయం కు సంబంధించిన సెక్రటరీ అయిన ప్రదీప్ అనే వ్యక్తి మరొక వ్యక్తిని వెంటబెట్టుకొని గాంధీజీ కాలనీలో ఉన్న ఫిర్యాదు ఇంటికి వెళ్లి మీ ఇల్లు తీసివేయమని విఎంసి వారు చెప్పినారు 24 గంటలలో మీ ఇల్లు ఖాళీ చేయవలెను లేకపోతే జెసిబి తెచ్చి ఇంటిని కూల్చి వేస్తామని భయభ్రాంతులకు గురి చేసినట్లు, విషయమై ఫిర్యాదు దారి హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టే ఇచ్చినట్లు, హైకోర్టులో స్టే వుండగా 3-8-24 తేదీన ప్రదీప్ అనే వ్యక్తి మరలా వచ్చి ఇంటిని ఖాళీ చేయమని, లేకుంటే జెసిబి తో ఇంటిని కూల్చి వేస్తామని ఫిర్యాదుని, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు, ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు

# సుప్రీం కోర్టు తీర్పు.. భారం కాబోతున్న విద్యుత్

భారత అత్యున్నత న్యాయస్థానం ఇటీవల మైనింగ్ రాయల్టీ కేసును విచారించి తీర్పును వెలువరించింది. ఖనిజాలు, గనులు కలిగి ఉన్న భూమిపై పన్నులు విధించే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. దాంతో మైనింగ్ కంపెనీలపై దాదాపు రూ.2 లక్షల భారం పడవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారతీయ మైనింగ్ రంగం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అత్యధిక పన్ను రేట్లను ఎదుర్కొంటుందని భారతీయ ఖనిజ పరిశ్రమల సమాఖ్య (ఫిమి) పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు వల్ల మైనింగ్, ఉక్కు, విద్యుత్, బొగ్గు రంగాల్లోని సంస్థలు గణనీయంగా ప్రభావితం అవుతాయని ఫిమి విచారం వ్యక్తం చేస్తుంది. బొగ్గుపైనే ఆధారపడి విద్యుత్ తయారు చేసుకునే రాష్ట్రాలు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాలని యోచిస్తున్నాయి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఏప్రిల్ 1, 2005 నుంచి మైనింగ్ కంపెనీలు రాష్ట్రాలకు రాయల్టీలు చెల్లించాల్సి ఉంటుంది. ఖనిజాలు, గనులు ఎక్కువగా ఉన్న జార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కంపెనీలు దీనివల్ల ఎక్కువగా ప్రభావితం చెందుతాయి. బొగ్గు ఎక్కువ వెలికితీసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేది ఆ రాష్ట్రాలే. అయితే బొగ్గునే ఆధారంగా చేసుకుని విద్యుత్ తయారు చేసుకునే రాష్ట్రాలకు కోర్టు తీర్పుతో నష్టం జరిగే అవకాశం ఉందని కొందరు నిపుణులు భావిస్తున్నారు. రాష్ట్రాలకు రాయల్టీలు చెల్లించాలనే ఉద్దేశంతో కంపెనీలు బొగ్గు ధరను పెంచే ప్రమాదం ఉంది. అందుకు అనుగుణంగా రాష్ట్రాల ట్రాన్స్?కోలు విద్యుత్ యూనిట్ ధరను పెంచుతాయి. అంతిమంగా సామాన్య ప్రజలపై భారం పడుతుంది. దాంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది.

### రూ.30 వేలకోట్ల ప్రాజెక్ట్‌లకు కేబినెట్ ఆమోదం

ఇప్పటికే చాలా రాష్ట్రాలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా



కొన్ని రాష్ట్రాల్లో గృహావరాలకు సైతం ఉచితంగా విద్యుత్‌ను అందిస్తామని పార్టీలు హామీ ఇచ్చాయి. ఆ పార్టీలే అధికారంలోకి రావడంతో విద్యుత్ సరఫరా భారంగా మారుతుంది. దానికితోడు సుప్రీం కోర్టు తీర్పు ప్రభావం చూపబోతుండడంతో విద్యుత్ తయారీకి అవసరమయ్యే బొగ్గును చౌకగా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలని యోచిస్తున్నాయి. దేశీయ బొగ్గును మండిస్తే బూడిద ఎక్కువగా వెలువడి సామర్థ్యం తగ్గుతుందని గతంలో కొన్ని సర్వేలు వెల్లడించాయి. చైనా వంటి దేశాల్లోని బొగ్గుతో తక్కువ బూడిద వస్తుండడంతో దాన్ని దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. ఇదిలాఉండగా, సుప్రీం కోర్టు తీర్పు వల్ల అంతిమ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. దాంతో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. పన్నుల విధానాన్ని స్థిరీకరించేందుకు, మైనింగ్ రంగం వృద్ధికి కేంద్ర ప్రభుత్వం శాసనపరమైన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మరో మహమ్మారి.. !




కోవిడ్ మహమ్మారి సృష్టించిన మహావిలయం నుంచి ప్రపంచం పూర్తిగా తేరుకోకముందే ఎంపాక్స్ రూపంలో మరో వైరస్ భూతం భూమండలాన్ని చుట్టేస్తోంది. తొలుత ఆఫ్రికా దేశాలకే పరిమితమైన ఈ వైరస్ తాజాగా రూపాంతరాలు చెంది ప్రాణాంతకంగా పరిణమించింది. ఆఫ్రికాలో ఇన్నేళ్లలో వందలాది మంది మరణాలతో ప్రపంచదేశాలు ఇన్నాళ్లకు అప్రమత్తమయ్యాయి. నిర్లక్ష్యం వహిస్తే మరో మహమ్మారిని స్వయంగా ఆహ్వానించిన వారమవుతామని దేశాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా హెచ్చరికలు జారీచేసింది. ఈ మేరకు బుధవారం ఆరోగ్య అత్యయిక స్థితిని ప్రకటించింది. ఆఫ్రికా ఖండాన్ని దాటి వేరే ఖండాల దేశాల్లోనూ వేగంగా వ్యాపిస్తుండటంతో 2022 ఏడాది తర్వాత తొలిసారిగా డబ్ల్యూహెచ్ఓ 'గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ'ని ప్రకటించింది. గత ఏడాదితో పోలిస్తే ఆఫ్రికాలో ఈ 7 నెలల్లో15,600 కేసులు నమోదయ్యాయి. 537 మంది ఎంపాక్స్ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. తాజాగా స్వీడన్, పాకిస్థాన్‌లకూ వైరస్ పాకింది. ఈ నేపథ్యంలో వైరస్ వ్యాప్తి, కట్టడి, నివారణ చర్యలుసహా వ్యాధి పుట్టుపూర్వోత్తరాలను ఒకసారి తెల్సుకుందాం.

### ఏమిటీ ఎంపాక్స్ వైరస్

1958లో తొలిసారిగా కోతుల్లో ఈ వైరస్‌ను కనుగొన్నారు. అందుకే ఈ వైరస్‌కు మంకీపాక్స్ పేరు స్థిరపడిపోయింది. అప్పట్లో పరిశోధన కోసం డెన్మార్క్‌కు తరలించిన కోతుల్లో కొత్త రకం వ్యాధి లక్షణాలు కనిపించడంతో ల్యాబ్ పరీక్షలు జరిపి ఈ వైరస్ ఉనికి కనిపెట్టారు. 1970లో కాంగో దేశంలో తొమ్మిదేళ్ల బాలుడికి ఈ వైరస్ సోకడంతో తొలిసారిగా మనుషుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. మనుషులు, చిట్టెలుకలకూ వైరస్ సోకడంతో 'మంకీ'పాక్స్‌కు బదులు ఎంపాక్స్ అనే పొట్టిపేరును ఖరారుచేశారు. ఆర్థోపాక్స్ వైరస్ రకానికి చెందిన ఎంపాక్స్ సోకితే చర్మం ఎర్రగా మారి పొక్కులు వస్తాయి. సొన చేరి పొక్కులు ఇబ్బంది పెడతాయి. దశాబ్దాల క్రితం లక్షలాది మందిని పొట్టనబెట్టుకున్న మశూచి వ్యాధికి కారణమైన వైరస్, ఎంపాక్స్ ఒకే జాతికి చెందినవి. గోవులకు సోకే గోమశూచి, వసీనియా వంటి వ్యాధులను కల్గించే వైరస్ కూడా ఈ రకానిదే.

### వైరస్ ఎలా సోకుతుంది

అప్పటికే వైరస్ సోకిన మనుషులు లేదా జంతువులను తాకినా, వారితో దగ్గరగా గడిపినా వైరస్ సోకుతుంది. కుక్క లేదా ఇతరత్రా పెంపుడు జంతువులకు వైరస్ సోకితే అవి మనుషులను కరిచినా, తాకినా, వాటి లాలాజలం, రక్తం, ఇతర స్రావాలు అంటుకున్నా వైరస్ సోకుతుంది. చర్మంపై గాయాలు, శరీర స్రావాలు, తుమ్మినపుడు పడే తుంపర్లు, నోటి లాలాజలం ఇలా వైరస్‌కు ఆవాసయోగ్యమైన ప్రతి తడి ప్రాంతం నుంచి వైరస్ సోకుతుంది ఎక్కువసేపు ముఖాన్ని ముఖంతో తాకినా, ముద్దుపెట్టుకున్నా సోకొచ్చు రోగి వాడిన దుస్తులు, వస్తువులను ముట్టుకున్నా, వాడినా వైరస్ సోకే అవకాశాన్ని కొట్టిపారేయలేం

### వేటి ద్వారా వ్యాధి వ్యాపిస్తుంది

రోగి వినియోగించిన దుస్తులు, మంచం, టవల్స్, పాత్రలు సాధారణ వ్యక్తి వాడితే అతనికీ వైరస్ వస్తుం లాలాజలం తగిలినా, కరచాలనం చేసినా సోకుతుంది. తల్లి నుంచి బిడ్డకు వైరస్ సంక్రమించవచ్చు.

### కొత్తగా ఏఏ దేశాల్లో విస్తరించింది

కొత్తగా 13 ఆఫ్రికా దేశాల్లో వేగంగా విస్తరిస్తోందని గత వారం గణాంకాల్లో వెల్లడైంది. క్రితంతో పోలిస్తే ఇక్కడ కేసులు 160 శాతం, మరణాలు 19 శాతం పెరగడం గమనార్హం. కొత్త కేసుల్లో 96 శాతం కేసులు ఒక్క కాంగోలోనే గుర్తించారు. ఎంపాక్స్ కొత్త వేరియంట్ రోగుల్లో మరింతగా వ్యాధిని ముదిరేలా చేసి జననాంగాల వద్ద చర్మగాయాలకు కారణమవుతోంది. దీంతో తమకు ఈ వైరస్ సోకిందన్న విషయం కూడా తెలీక చాలా మంది కొత్త వారికి వైరస్‌ను అంటిస్తున్నారు. 2022 ఏడాదిలో ఎంపాక్స్ క్లాడ్2 రకం వేరియంట్ విజృంభిస్తే ఈసారి క్లాడ్1 వేరియంట్ వేగంగా సంక్రమిస్తోంది. ఈ వేరియంట్ అత్యంత ప్రమాదకరం.

### లక్షణాలు ఏమిటీ

చర్మంపై దద్దుర్లతోపాటు జ్వరం, భరించలేని తలనొప్పి, కండరాల నొప్పి, వెన్ను నొప్పి వస్తాయి. ఒళ్లంతా నీరసంగా ఉంటుంది. గొంతు ఎండిపోతుంది. మధ్యస్థాయి పొక్కులు పైకి తేలి ఇబ్బంది కల్గిస్తాయి. మనుషుల్లో ఒకరి నుంచి మరొకరికి, వన్యప్రాణుల నుంచి సోకుతుంది. 90 శాతం కేసుల్లో ముఖంపైనా, 75 శాతం కేసుల్లో అరచేతులు, పాదాల మీద, 30 శాతం కేసుల్లో జననాంగాల మీద పొక్కులు వస్తాయి. నీటి బొడిపెలుగా చిన్నగా మొదలై పెద్దవై తర్వాత సొన చేరి ఎర్రగా, నల్లగా మారి పగులుతాయి.

### వ్యాక్సిన్ ఉందా

అత్యల్ప లక్షణాలు కనిపిస్తే వ్యాధి దానంతట అదే తగ్గిపోతుంది. ప్రస్తుతానికి ఎంపాక్స్ సోకిన వారికి నిర్దష్టమైన చికిత్స విధానంగానీ వ్యాక్సిన్‌గానీ లేవు. మశూచి చికిత్సలో వాడే యాంటీ వైరల్ ఔషధమైన టికోవిరమాట్(టీపీఓఎక్స్ ఎక్స్)ను ఎంపాక్స్ రోగులకు ప్రయోగాత్మకంగా వాడుతున్నారు. అమెరికాలో మశూచికి వాడే జెనియోస్ డ్రగ్స్‌నే 18 ఏళ్లు, ఆపైబడిన వయసు రోగులకు ఇస్తున్నారు. కోవిడ్ దెబ్బకు సంపన్న, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యాధులు ప్రబలేలోపే నివారణ చర్యలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఆరోగ్యపరంగా నిఘా కార్యక్రమాలు కొనసాగుతున్నాయిగానీ వెనుకబడిన ఆఫ్రికా దేశాల్లో అవేం లేవు. దీంతో వైరస్ వ్యాప్తి ఆగట్లేదు.

# ఎట్టకేలకు కశ్మీర్ ఎన్నికలు




పదేళ్లుగా అసెంబ్లీ ఎన్నికలూ...దాదాపు ఆరేళ్లనుంచి ప్రజా ప్రభుత్వం జాడా లేని జమ్మూ-కశ్మీర్‌లో ఎట్టకేలకు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. వచ్చే నెల 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో మూడు దఫాలుగా ఈ ఎన్నికలుంటాయని ఎన్నికల సంఘం(ఈసీ) శుక్రవారం ప్రకటించింది. ఈ సెప్టెంబర్ 30లోగా అక్కడ ఎన్నికలు నిర్వహించి తీరాలని సుప్రీంకోర్టు నిరుడు డిసెంబర్‌లో ఇచ్చిన ఆదేశాల పర్యవసానంగా ఈ ప్రకటన తప్పలేదు. జమ్మూ-కశ్మీర్ ఆఖరి దశ ఎన్నికలతోపాటే... అంటే అక్టో బర్ 1న హరియాణా అసెంబ్లీకి కూడా ఎన్నికలుంటాయి. రెండుచోట్లా ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 4న వెల్లడవుతాయి. హరియాణాతోపాటే నవంబర్ నెలాఖరుకు గడువు ముగుస్తున్న మహారాష్ట్ర అసెంబ్లీకి కూడా ఎన్నికలుంటాయని అందరూ భావించారు. జార?ండ్ అసెంబ్లీ పదవీ కాలం వచ్చే జనవరితో పూర్తవుతుంది. కానీ మహారాష్ట్రలో గణేశ్ చతుర్థి, దీపావళి కారణంగా ఆ ఎన్నికలు విడిగా నిర్వహిస్తామని ఈసీ చెబుతోంది. కశ్మీర్‌లో ఎన్నికల ప్రకటనకు కొన్ని గంటలముందు భారీ స్థాయిలో పోలీసు ఉన్నతాధికారుల బదిలీలు యాదృచ్ఛికం కాదు. విపక్షంలో ఉండగా కశ్మీర్ పరిణామాలపై ఒంటికాలిపై లేచిన బీజేపీకి అధికారం వచ్చిన తొలినాళ్లనుంచీ అదొక అంతుచిక్కని పజిల్‌గా మారిందన్నది వాస్తవం. గవర్నర్ పాలన వచ్చినా, ఆ రాష్ట్రానికి స్వయంప్రతిపత్తినిచ్చే 370 అధికరణను రద్దుచేసి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు-జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్‌లుగా విభజించి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించినా ఆశించిన స్థాయిలో ప్రశాంతత ఏర్పడలేదు. కశ్మీర్ లోయ ఎంతో కొంత నయం. అంతక్రితం పెద్దగా ఉగ్రవాద ఘటనల జాడలేని జమ్మూ ప్రాంతంలో ఆ ఉదంతాలు పెరిగాయి. 21 మంది జవాన్లు ఉగ్రవాదుల తుపాకి గుళ్లకు బలయ్యారు. నిరుడు ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకొచ్చాక ఇంతవరకూ 17 సార్లు భద్రతా బలగాలపై ఉగ్రవాద దాడులు జరిగాయి. ఈ ఘటనల్లో 18మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈమధ్య ఆ రాష్ట్రానికి వెళ్లినప్పుడు జనం మార్పు కోరుకోవటంతోపాటు ఆ మార్పులో భాగస్వాములయ్యేందుకు ఉవ్విళ్లూరుతున్న వైనం కళ్లబడిందని ప్రధాన ఎన్నికల కమిష నర్ రాజీవ్ కుమార్ అన్నారు. వారు బుల్లెట్లకన్నా బ్యాలెట్లే కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఎక్కడి ప్రజలైనా బుల్లెట్లు కోరుకోరు. తమ జీవనం సజావుగా సాగాలనీ, కనీస అవసరాలు తీరా లనీ కాంక్షిస్తారు. అది అసాధ్యమైనప్పుడే ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. దాన్ని ఏ శక్తులు ఎలా ఉపయోగించుకుంటాయన్నది వేరే విషయం. ఆయనన్నట్టు మొన్న లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూ- కశ్మీర్, లద్దాఖ్‌లలో జనం బారులు తీరిన మాట వాస్తవం. కానీ అంతక్రితం కూడా ఇదే పరిస్థితి. అది రాష్ట్రంగా ఉన్నప్పుడు 2014 నవంబర్, డిసెంబర్ నెలల్లో చివరిగా ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్ని కలప్పుడు సైతం ఉగ్రవాదుల బెదిరింపులు, వేర్పాటువాదుల ఎన్నికల బహిష్కరణ పిలుపు బేఖా తరు చేసి వోటర్లంతా పోలింగ్ కేంద్రాల ముందు క్యూ కట్టారు. కానీ వారికి దక్కిందేమిటి? ఎవరికీ మెజారిటీ రాని స్థితిలో మూడు నెలల పాటు గవర్నర్ పాలన తప్పలేదు. ఆ తర్వాత ఊహించని రీతిలో పీడీపీ-బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైనా అది ముచ్చటగా మూడేళ్లు కూడా నడవలేదు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జమ్మూ-కశ్మీర్ అసెంబ్లీలో స్థానాల సంఖ్య 83 నుంచి 90కి పెరిగింది. జమ్మూ ప్రాంతానికి ఆరు, కశ్మీర్‌కు ఒకటి అదనంగా వచ్చాయి. దీనికితోడు పాక్ ఆక్ర మిత కశ్మీర్ ప్రాంతానికి 24 స్థానాలున్నాయి. మొత్తంగా అసెంబ్లీ స్థానాలు 107 నుంచి 114కు పెరి గాయి. ఈమధ్య జరిగిన లోక్‌సభ ఎన్నికల సరళి గమనిస్తే 24.36 శాతం ఓట్లతో బీజేపీ ముందంజలో ఉండగా, 22.3 శాతంతో నేషనల్ కాన్ఫరెన్స్ రెండోస్థానంలో ఉంది. కాంగ్రెస్‌కు 19.38శాతం, పీడీపీకి 8.48 శాతం ఓట్లు లభించాయి. బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్‌లు చెరో రెండు సీట్లూ గెల్చుకున్నాయి. యూఏపీఏ కింద అరెస్టయిన పాత్రికేయుడు ఇంజనీర్ రషీద్ జైల్లోవుంటూ బారా ముల్లా స్థానంనుంచి ఇండిపెండెంట్‌గా గెలిచారు. మొత్తానికి ప్రస్తుతం తనకు అనుకూల వాతా వరణం ఉన్నదని బీజేపీ విశ్వసిస్తోంది. తాజా ఎన్నికల ప్రకటనకు అది కూడా కారణం కావొచ్చు. హరియాణాలో ఈసారి ఒంటరి పోరుకు సిద్ధపడుతున్న బీజేపీకి పరిస్థితి ఆశాజనకంగా లేదు. 2014లో 90 స్థానాలున్న అసెంబ్లీలో 47 స్థానాలు గెల్చుకుని సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ... 2019లో 40తో సరిపెట్టుకుంది. ఆ ఎన్నికల్లో పది సీట్లు గెల్చుకున్న దుష్యంత్ చౌతాలాతో కూటమి కట్టి పాలించింది. అయితే ఆ పార్టీ మూణ్ణెల్లక్రితం మద్దతు ఉపసంహరించుకోగా దిన దినగండంగా నెట్టుకోస్తోంది. ఈసారి స్పష్టమైన మెజారిటీతో అధికారం ఖాయమని కాంగ్రెస్ అను కుంటున్నా అదంత సులభం కాదని విశ్లేషకుల అంచనా. అంతర్గత పోరును అదుపు చేసుకుని, విప క్షాలతో కలిస్తేనే బీజేపీని నిలువరించటం వీలవుతుందని వారంటున్నారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వా లెలా ఉంటాయన్న సంగతి పక్కనబెడితే... ముందు ఎన్నికలకు విశ్వసనీయత తీసుకురాటం ఎలా గన్నది ఈసీ పరిశీలించాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో 140 స్థానాల్లో పోలైన వోట్లకన్నా లెక్కించిన ఓట్లు అయిదు కోట్లు అధికమని వోట్ ఫర్ డెమాక్రసీ (వీఎఫ్‌డీ) బయటపెట్టింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఈ అధిక వోట్లు 47 లక్షలు. పర్యవసానంగా ఇతర రాష్ట్రాల మాటెలావున్నా ఏపీలో కూటమి సర్కా రుకు ఈవీఎం ప్రభుత్వమన్న ముద్రపడింది. పైగా కొన్నిచోట్ల సీల్ చేసిన ఈవీఎంల బ్యాటరీచార్జింగ్ పెరిగిన వైనం కూడా వెల్లడైంది. ఇంత అస్తవ్యస్తంగా నిర్వహణ ఉంటే ఇలాంటి ఎన్నికలను ఎవరైనా విశ్వసించగలరా? ఎన్నికల సంఘం ఆలోచించాలి.